





www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 24 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 248 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సోషల్‌మీడియాను షేక్ చేస్తున్న హైదరాబాద్ అభివృద్ధి..



2లో..

# విదేశాలకు సింగరేణి విస్తరణ

**బయ్యారం ఉక్కు మైనింగ్ అప్పగిస్తాం**
**15 వేల డిపెండెంట్ ఉద్యోగాలిచ్చాం**
**రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి**
**పారిశ్రామికవాడగా రామగుండం అభివృద్ధి**
**కాంగ్రెస్‌ను నమ్మితే మంచిర్యాలలో పేకాటక్లబ్బులే**
**బడే నాగజ్యోతి ములుగుకే వెలుగునిచ్చే జ్యోతి అవుతుంది**
**కాంగ్రెస్‌కు ఓటేస్తే భూపాలపల్లి మొత్తం ఆగమాగమైతది**
**మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి సభల్లో**
**బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్**








**హైదరాబాద్, నవంబర్ 24 (అక్షరం న్యూస్):**
తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణిని కాపాడుకొంటామని సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. విదేశాలకు కూడా సంస్థను విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే సింగరేణి కార్మికులకు 15 వేల డిపెండెంట్ ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కట్టమంటే కేంద్రం పట్టించుకోవటంలేదని విమర్శించారు. సింగరేణిలో ఎంతో గొప్ప నైపుణ్యం ఉన్న కార్మికులున్నారని, బయ్యారంలో ఇనుప ఖనిజాన్ని వెలికితీసే బాధ్యత వారికే అప్పగిస్తామని చెప్పినా కేంద్రం స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. సింగరేణిని, తెలంగాణను ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని నిప్పులు చెరిగారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. రాబోయే రోజుల్లో గిరిజనేతరులకు



## నేడు రాజస్థాన్‌లో పోలింగ్

**199 స్థానాల్లో ఓటింగ్ కాంగ్రెస్, బీజేపీలకు**
**40 స్థానాల్లో రెబెల్స్ బెడద**



## హౌమ్‌లోన్‌పై వడ్డీభారం సర్కారుదే

**అందరికీ ఇల్లు.. నిరక్షరాస్యత నిల్**
**వచ్చే దఫాలో ఇవే బీఆర్ఎస్‌ప్రాథమ్యాలు**
**హైదరాబాద్‌లో నిరంతరాయంగా తాగునీరు**
**ఏపీతో లింక్‌చేసి ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టం**
**పదేండ్లలోగా 415 కిలోమీటర్లకు మెట్రో విస్తరణ**
**ఓఆర్ఆర్–ఆర్ఆర్ఆర్ మధ్యలో శాటిలైట్ టౌన్‌షిప్‌లు**
**2036 నాటికి ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే స్థాయికి..**
**రియల్ ఎస్టేట్ సమ్మిట్‌లో మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, నవంబర్ 24 (అక్షరం న్యూస్):**
తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యుత్తు, సాగు, తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. వచ్చే టర్మ్‌లో రెండు అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో పక్కా ఇల్లు లేని కుటుంబం ఉండకూడదని, ప్రతి ఒక్క కుటుంబానికి సొంత ఇల్లు కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. హౌజ్ ఫర్ ఆల్ లక్ష్యంగా గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూంతోపా టు హౌమ్ లోన్‌తో ఇల్లు కొనుక్కునే వారి కోసం కొత్త స్కీం తీసుకొస్తామని, వడ్డీ భారం ప్రభుత్వమే భరిస్తుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణను నిరక్షరాస్యత లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. క్రెడాయ్ హైదరాబాద్, నరెడ్కో తెలంగాణ, తెలంగాణ బిల్డర్స్ ఫోరం, తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ (టీడీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరిగిన రియల్ ఎస్టేట్ సమ్మిట్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్ అని.. ఇప్పుడు సరికొత్త నగరం ఎంతో అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. వారసత్వంగా మనకు లభించిన హైదరాబాద్‌ను కాపాడుకొంటూనే, కొత్తగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుంటూ భవిష్యత్తు తరాలకు మెరుగైన హైదరాబాద్‌ను ఇవ్వాలన్నది

మిగతా 2లో..



## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా

**కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అంధకారమే**
**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**నల్లగొండ, నవంబ ర్ 23 (అక్షరం న్యూస్:**
బీఆర్ఎస్‌కు ప్రజల సంపూ ర్ణ మద్దతు ఉన్నదని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కా వడం లాంఛనమేనని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.దేశంలోనే గొప్ప విజన్ ఉన్న నేత కేసీఆర్ అని, ఆయన నాయకత్వంతో తెలంగాణ సురక్షితంగా ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నదని, ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కర్ణాటకలో అమలు కావడం లేదని దుయ్యబట్టారు. ఒక అవకాశం ఇవ్వాలని అడుగుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి నల్లగొండ ప్రజలు నాలుగు సార్లు అవకాశం ఇస్తే ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.



## విమానాలకు సిగ్నల్ ముప్పు

**పశ్చిమాసియాలో స్పూఫ్ సిగ్నల్స్**
**పౌర విమానాలకు నకిలీ సంకేతాలు**
**ప్రమాదాలకు దారితీయొచ్చు**
**విమానయాన సంస్థలకు డీజీసీఏ హెచ్చరిక**



## జగన్, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు

**ఏపీ సీఎం బెయిల్ రద్దు పిటిషన్‌పై ధర్మాసనం విచారణ**

**హైదరాబాద్, నవంబర్ 24 (అక్షరం న్యూస్):**
ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్‌ను రద్దుచేయాలని ఎంపీ రఘు రామకృష్ణ రాజు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. జగన్, సీబీఐ సహా ప్రతివాదులందరికీ జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. జగన్ బెయిల్‌ను సీబీఐ, ఈడీ కనీసం సవాల్ చేయలేదని ఎంపీ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పదేండ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, అధికారంలోకి



## రైతుబంధుకు లైన్ క్లియర్

**కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి**
**ఫలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి**
**సాఫీగా అందరికీ పెట్టుబడి సాయం**
**కాంగ్రెస్ కుట్ర రాజకీయం**
**పటాపంచలు**
**29, 30 తేదీల్లో ఇవ్వొద్దని**
**కమిషన్ షరతు**
**నేడు, రేపు, ఎల్లుండి**
**బ్యాంకులకు సెలవులు**
**మంగళవారం నుంచి**
**పంపిణీకి చర్యలు**



**హైదరాబాద్, నవంబర్ 24 (అక్షరం న్యూస్):**
రైతులకు మేలు చేయాలన్న బీఆర్ఎస్ కృషి ఫలించింది. రైతులకు కీడు చేయాలనుకున్న కాంగ్రెస్ కుట్రలు పటాపంచలయ్యాయి. యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతుబంధు పంపిణీకి లైన్‌క్లియర్ అయింది. రైతుబంధు పంపిణీకి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే పలు షరతులతో అనుమతులు జారీ చేయడం గమనార్హం. ఎన్నికలు ఉన్నందున ఈ నెల 29, 30 తేదీల్లో పంపిణీ చేయొద్దని ఆదేశించింది. ఎన్నికల సంఘం షరతులు పెట్టినప్పటికీ అర్హులైన

మిగతా 2లో..

# విదేశాలకు సింగరేణి విస్తరణ

పోడు పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. మంచిర్యాల, రామగుండం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఓటును సద్వినియోగం చేసుకుంటేనే ఐదేండ్లు రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. అభ్యర్థుల గుణగణాలతోపాటు, వారి వెనుక ఉన్న పార్టీల చరిత్రను, ప్రజలపట్ల వారి దృక్పథాన్ని చూడాలని కోరారు. కాంగ్రెస్ గెలిచేది లేదు.. సచ్చేది లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు తాను 80 నియోజకవర్గాల్లో తిరిగానని, ఎక్కడా ఏం గాలి లేదని, అంతా తుస్సుమన్నదని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే మోరీల వేసినట్టే

ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో మంచినీళ్లు, సాగునీళ్లకు ఎంతో గోసపడ్డామని గుర్తుచేశారు. చేనేత కార్మికులు, రైతుల ఆకలి చావులు, వలసలతో తల్లడిపోయామని తెలిపారు. 'రైతుబంధు దుబారా అని, 24 గంటల కరెంటు వృథా అని కాంగ్రెస్ అంటున్నది. రైతుల భూముల రక్షణకు, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చిన ధరణిని కూడా తీసేస్తామంటున్నది. అదే జరిగితే మళ్లీ దళారులు, పైరవీకారుల రాజ్యమొస్తది. భూములు గోల్‌మాల్ అవుతాయి. కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీని, నవోదయ పాఠశాలను కూడా ఇవ్వలేదు. ఆ పార్టీకి ఓటెందుకు వేయాలి? కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే మోరీలో వేసినట్టే. పదేండ్లు కష్టపడి అనేక రంగాలను అభివృద్ధి చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నాం. బీఆర్ఎస్ గెలిస్తేనే ఈ కార్యక్రమాలన్నీ కొనసాగుతాయి. ఎవడు యుద్ధం చేస్తే వాడికే కత్తి ఇవ్వాలి. బీఆర్ఎస్‌నే మరోసారి గెలిపించాలి' అని కోరారు.

సింగరేణికి బయ్యారం ఉక్కు మైనింగ్

తెలంగాణ ఆస్తి అయిన సింగరేణిని సరిగా నిర్వహించటం చేతకాక కాంగ్రెస్ దద్దమ్మలు సగం కంపెనీని కేంద్రానికి ఇచ్చేశారని సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్, సీపీఐ యూనియన్ నేతలు కూడబలుక్కొని సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలను ఊడగొట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే వాటిని పునరుద్ధరించామని, 15 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. రైటర్ అయినవాళ్లు ఉద్యోగం తీసుకోకుంటే రూ.25 లక్షలు ఇస్తున్నామని, సింగరేణి కార్మికులు ఇల్లు కట్టుకుంటే వడ్డీ లేకుండా రూ.10 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. సింగరేణి కార్మికులకు ఆదాయపన్ను మాఫీ చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఎప్పుడో కేంద్రానికి పంపించామని, ఇప్పటికీ బీజేపీ సర్కారు స్పందించలేదని ధ్వజమెత్తారు. అదీగాక సింగరేణిని బంద్ చేసి ఆస్ట్రేలియా నుంచి అదానీ తీసుకొచ్చే బొగ్గును కొనుగోలు చేయాలని మోదీ సర్కారు ఒత్తిడి చేస్తున్నదని మండిపడ్డారు. సింగరేణి లాభాల్లో కార్మికుల వాటా గతంలో 18 శాతం మాత్రమే ఉంటే, బీఆర్ఎస్ ప్రభుత్వం 32 శాతం వాటా ఇస్తున్నదని, దీపావళి బోనస్‌గా రూ.వెయ్యికోట్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడేనాటికి నష్టాల్లో ఉన్న సింగరేణిని నేడు రూ.2,200 కోట్ల లాభాల్లోకి తీసుకొచ్చామని వివరించారు. 'రాష్ట్రంలోని ఇతర గనుల్లో కూడా సింగరేణివాళ్లు ఎందుకు పనిచేయకూడదు? ఆ పనులను కూడా అప్పగించేందుకు ఆలోచన చేస్తున్నం. అంతేకాదు ఆస్ట్రేలియా, ఇండోనేషియాకు సీఎండీని పంపించా. గనులను పట్టుకోవాలనే ఆలోచన చేస్తున్నాం. సింగరేణి తెలంగాణ కొంగుబంగారం. అన్నం పెట్టే తల్లి. సింగరేణిని ఇంకా విస్తరించుకుంటం తప్ప రాజీపడం. ఇంకా ముందుకు తీసుకుపోతాం' అని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు.

మమ్మల్ని గెలిపిస్తే బీఆర్ఎస్‌లోనే చేరుతామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొత్త ట్విస్టెల్ ప్రచారం మొదలు పెట్టారు. అదంతా ఝూటా ముచ్చటే. లంగతనం చేసి గెలవాలనే బద్మాష్‌తనం తప్ప వాస్తవం కాదు.

గిరిజనేతరులకూ పోడుపట్టాలు

ములుగు నియోజకవర్గంలో గిరిజనులకు 48,161 ఎకరాల పోడు భూములు పంపిణీ చేశామని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. గిరిజనులపై పోడు భూముల విషయంలో నమోదైన కేసులను కూడా ఎత్తివేశామని చెప్పారు. పంపిణీ చేసిన భూములకు రైతుబంధు, రైతు బీమా ఇస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోని బోరుబావులకు త్రీఫేజ్ కరెంటు లేనిచోట కనెక్షన్లు ఇచ్చే ప్రక్రియ దాదాపు పూర్తయ్యిందని వెల్లడించారు. 'కొంత మంది గిరిజనులు కానివారి చేతిలో కొన్ని పోడు భూములున్నాయి. వారు సమస్య పరిష్కరించాలని అడుగుతున్నారు. ఇది కేంద్రం చేతిలో ఉన్నది. గిరిజనులు కానివారికి పోడు భూములకు పట్టాలిస్తామని నేను మాట ఇస్తున్నా' అని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు.

సమ్మక్క సారక్క తల్లి ఉండే నేలకు వందనం

'సమ్మక్క సారక్క తల్లి ఉండే ఈ నేలకు వందనం. అనేకసార్లు సమ్మక్క సారక్క జాతరకు వచ్చిన. అమ్మా సమ్మక్క తల్లి.. సారక్క తల్లి.. మా తెలంగాణ మాకు వచ్చేటట్టు చెయ్యి అని ఎన్నోసార్లు మొక్కుకున్నా. తల్లికి బంగారాన్ని సమర్పించిన. గతంలో మన జాతరకు ఆదరణ లేకుండె. జాతరకొచ్చే రోడ్లు బాగా లేకుండె. ఒకసారి నేను వస్తే ట్రాఫిక్‌జాంలో రాత్రంతా ఇరుక్కున్నా. ఇప్పుడు ఏటా రూ.80 -100 కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రస్థాయి పండుగగా గుర్తించి బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్నాం. ఇంకా జాతరను అభివృద్ధి చేయాల్సిన అవసరమున్నది. ఈ దిశలో ప్రయత్నం చేద్దాం' అని సీఎం కేసీఆర్ తెలిపారు. కల్యాణలక్ష్మి పథకం పెట్టాలన్న ఆలోచనకు ములుగులోనే పుట్టిందని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు.

సీతక్క రాదు.. ఏం అడగదు

ములుగు ఎమ్మెల్యే సీతక్కపై సీఎం కేసీఆర్ విమర్శలు గుప్పించారు. 'ఇకడ కొన్ని పనులు కావాల్సి ఉన్నది. ఎమ్మెల్యేగా నువ్వు ఏ పార్టీలోనైనా ఉండొచ్చు గాక.. తప్పకుండా ముఖ్యమంత్రిని కలవాలి. గవర్నమెంట్‌లో ఉన్నవాళ్లను కలవాలి. మాట్లాడాలి. మీ ఎమ్మెల్యే ఎన్నడూ రాదు. ఏం అడగదు. మాకు తోచినవి, తెలిసినవి.. మా పార్టీవాళ్లు చెప్పిన పనులు చేసుడే తప్ప ఆమె వచ్చి ఎన్నడూ అడుగదు. ఏం చేసిన్రు మీరు అంటే.. ఏం చేయలేదు ? మీ కాంగ్రెస్ పాలనలో మంచినీళ్లు ఇచ్చారా? మీ కాంగ్రెస్ పాలనలో కరెంటు ఇచ్చారా? మీరు రైతుబంధు ఇచ్చారా? మరి ఇవాళ ఇవన్నీ మేం ఇచ్చాం కదా? మీ కాంగ్రెస్ కాలంలో పోడు భూములు పంచారా? ఇవాళ మేం పంచినం కదా? మరి ఏం చేశారంటే? ఈ వాదులాటలు కాదు. జరగాల్సింది ప్రజల క్షేమం' అని పేర్కొన్నారు.

వెంకటరమణారెడ్డిని గెలిపించండి

భూపాలపల్లిలోని కొత్త మండలాలను అభివృద్ధి చేస్తామని, ఇంజినీరింగ్ కాలేజీని వందశాతం ఏర్పాటు చేస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. గతంలో మధుసూదనాచారి ఎమ్మెల్యేలా ఉన్నప్పుడు రెండుమూడుసార్లు ఇక్కడికి వచ్చానని, భూపాలపల్లిని జిల్లా చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంటకరమణారెడ్డి ఎప్పుడొచ్చినా భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం గురించే అడుగుతారని, వ్యక్తిగత పనులను ఏరోజూ అడగలేదని పేర్కొన్నారు. భూపాలపల్లికి మరింత మేలు జరగాలంటే అనుభవమున్న వెంకటరమణారెడ్డి గెలవాలని తెలిపారు. లేదంటే భూపాలపల్లి కిందమీద అయితదని, ఆగమాగమయ్యే ఆస్కారముంటదని హెచ్చరించారు.

కాంగ్రెస్ గెలిచేది లేదు.. సచ్చేది లేదు. ఇప్పటి వరకు 80 నియోజకవర్గాల్లో తిరిగిన. ఎక్కడా ఏ గాలీ లేదు. అంతా తుస్సుమన్నది.

దివాకర్‌రావును దీవించండి

మంచిర్యాలకు గూడెం లిఫ్ట్ ద్వారా నీళ్లు అందిస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి దివాకర్‌రావు చాలా సౌమ్యుడని, హరాకిరి పనులు చేసేవాడు కాదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే వాడకట్టుకో పేకాట క్లబ్ వస్తుందని ఎద్దేవా చేశారు. తమను గెలిపిస్తే బీఆర్ఎస్‌లోనే చేరుతామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొత్త ట్విస్టెల్ ప్రచారం మొదలు పెట్టారని, అదంతా జూటా ముచ్చటేనని, లంగతనం చేసి గెలవాలనే బద్మాష్‌తనం తప్ప వాస్తవం కాదని సీఎం స్పష్టంచేశారు. దివాకర్‌రావును గెలిపిస్తేనే లాభం జరుగుతుందని వెల్లడించారు. దివాకర్‌రావుకు మద్దతుగా నిలుస్తున్న అరవింద్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నాగజ్యోతి ములుగుకే జ్యోతి

ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి చరిత్ర అందరికీ తెలుసని సీఎం అన్నారు. 'దుర్మార్గమైన ఇందిరమ్మ రాజ్యం ఉన్నప్పుడే బడే నాగజ్యోతి తండ్రి ఉద్యమాలకు పోయి అమరుడైండు. ప్రజల కోసం తన ప్రాణాలు ఇచ్చిండు. ఆయన స్వార్థం కోసం అమరుడు కాలేదు. ప్రజల పక్షాన కొట్లాడేందుకు వెళ్లి బలయ్యారు. అలాంటి వ్యక్తి బిడ్డ నాగజ్యోతి. నాకు తల్లిలేదు తండ్రి లేదు.. ములుగు ప్రజలు నా తల్లిదండ్రులని చెప్పింది. నేను మీ అందరినీ కోరుతున్నా.. ఆమె కష్టపడి చదువుకున్నది. ఉన్నత విద్యావంతురాలుగా ఎదిగింది. సర్పంచ్‌గా పని చేసి ఇవాళ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హోదాకు వచ్చింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడగొట్టినా మాట తప్పకుండ ఇచ్చిన హామీ మేరకు ములుగు జిల్లాను ఏర్పాటు చేశాం. మీ దగ్గరికి ఇవాళ ఆఫీసులు వచ్చాయి. మెడికల్ కాలేజీ వచ్చింది. 400 పడకల దవాఖాన వస్తుంది. దాంతోపాటే నర్సింగ్ కాలేజీ వస్తది. పారామెడికల్ కాలేజీ కోర్సులు వస్తయ్. ఏటూరునాగారంలో డయాలసిస్ కేంద్రం పెట్టించాం. బడే నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా వెలుగుతుంది' అని సీఎం అన్నారు.

రైతుబంధు దుబారా.. 24 గంటల కరెంటు వృథా అని కాంగ్రెస్ అంటున్నది. ధరణిని కూడా తీసేస్తామంటున్నది. అదే జరిగితే మళ్లీ దళారులు, పైరవీకారుల రాజ్యమొస్తది. భూములు గోల్‌మాల్ అవుతాయి.

ఉద్యమకారుడు చందర్ గెలిస్తేనే లాభం..

గుర్జికమ్మికి చెందిన వెయ్యి ఎకరాల భూములకు కాస్తుదారులకే పట్టాలు ఇప్పించామని సీఎం కేసీఆర్ వివరించారు. బీఆర్ఎస్ రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని, ఉద్యమకారుడని, 74రోజులు జైల్లో ఉన్నాడని గుర్తుచేశారు. అటువంటి వ్యక్తి గెలిస్తే ప్రజలకు లాభం జరుగుతుందని తెలిపారు. చందర్ కూడా సింగరేణి కార్మికుడి కొడుకేనని, ఆయనకు సింగరేణి గురించి మంచి అవగాహన ఉన్నదని, మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రామగుండం అభివృద్ధి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. రామగుండం ఏరియాలో బొగ్గు, నీళ్లు, రవాణా వసతులు ఉన్నా పరిశ్రమలే లేవని, రాబోయే రోజుల్లో పరిశ్రమలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని, మంచి పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

## జగన్, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు

వచ్చాక సాక్ష్యాలు చెరిపేస్తున్నారని, కేసు తీవ్రత దృష్ట్యా వెంటనే బెయిల్ రద్దు చేయాలని కోరారు. అయితే, సాక్ష్యాలు చెరిపేస్తున్నారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా? అని ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ ఎంపీ రఘురామ తెలంగాణ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## రైతుబంధుకు లైన్ క్లియర్

ప్రతి రైతుకూ రైతుబంధు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎప్పటి మాదిరిగానే తొలుత ఎకరం నుంచి రైతుబంధు పంపిణీ ప్రారంభించనున్నది.

అయితే ఎన్నికల సంఘం ఆదేశాలతో శనివారం (ఈరోజు) నుంచే పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ, శని, ఆది, సోమవారం బ్యాంకులకు సెలవులున్నాయి. దీంతో మంగళవారం నుంచి రైతుబంధు సాయం పంపిణీ చేయనున్నది. ఇందుకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించారు. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే. ఇప్పటికే రైతుబంధు కింద 11 విడతల్లో రూ.72 వేల కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేయడం ఒక రికార్డు. రైతుబంధు పథకం ద్వారా ఏటా 65 లక్షలకుపైగా రైతులకు పెట్టుబడి గోస తీరుతున్నది.

ఈసీని ఒప్పించిన బీఆర్ఎస్

రైతుబంధు పంపిణీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసింది. గత నెల 23న ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే రైతుబంధు పంపిణీ చేయకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ రైతుబంధు పంపిణీ చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై బీఆర్ఎస్ ప్రభుత్వం పోరాటం చేసింది. రైతుబంధుకు అనుమతివ్వాలని కోరుతూ పలుమార్లు ఈసీకి లేఖలు రాసింది.అయినప్పటికీ ఎన్నికల సంఘం పలు సందేహాలను వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ నిధుల పంపిణీకి కేంద్రానికి అనుమతిచ్చినందున రైతుబంధు పంపిణీకి తమకూ అనుమతి ఇవ్వాలని కోరింది. రైతులకు పెట్టుబడి సాయం అవసరాన్ని ఈసీకి నివేదించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ విజ్ఞప్తులపై స్పందించిన ఎన్నికల సంఘం ఎట్టకేలకు రైతుబంధు పంపిణీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రైతుబంధుకు లైన్‌క్లియర్ కావడంపై రైతుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. యాసంగి సాగుకు పెట్టుబడి గోస తీరిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హోమ్‌లోన్‌పై వడ్డీభారం సర్కారుదే

బీఆర్ఎస్ ఉద్దేశమని చెప్పారు. వచ్చే టర్మ్‌లో బృహత్ ప్రణాళికలను అమలు చేయబోతున్నట్టు తెలిపారు.

బెంగళూరు కంటే హైదరాబాద్ చాలా బెటర్

రియల్ బూం ఇలాగే ఉండాలంటే తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండాలని కేటీఆర్ అన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో గత రెండేండ్లలో బెంగళూరు కంటే హైదరాబాద్ ముందంజలో నిలిచిందని తెలిపారు. బెంగళూరులో అనరాక్ అనే కంపెనీ 28 శాతం రియల్ గ్రోత్ పడిపోయిందని రెం డు రోజుల క్రితం నివేదిక ఇచ్చిందని చెప్పా రు. కీచులాటలు లేకుండా, సీఎం పదవి కోసం కొట్లాడుకోకుండా, ఆరు నెలలకోసారి సీల్డ్ కవర్ సీఎం వచ్చి మన నెత్తిన కూర్చోకుండా సొంతంగా నిర్ణయం తీసుకునే అధికారం ఉండాలన్నారు. రాష్ట్రం వచ్చిన కొత్తలో సీఎం కేసీఆర్ రియల్ ఎస్టేట్ రంగ నిపుణులతో ఒక రోజు కూర్చొని చర్చించి, ఆదే రోజు ఆరు జీవోలు ఇచ్చారని, అదే ఢిల్లీ వాళ్లు చేస్తారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. వేగంగా నిర్ణయాలు తీసుకోవాలంటే సుస్థిర ప్రభుత్వం, బలమైన నాయకత్వం ఉండాలన్నారు.

తెలంగాణ కోసం చచ్చేంత మమకారం

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని, ప్రభుత్వాన్ని విమర్శించేందుకు ప్రతిపక్షాలకు అంశాలే లేవని కేటీఆర్ అన్నారు. అందుకే ప్రజలకు సంబంధం లేని అంశాలను ఎన్నికల్లో ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టు తమకు ఉన్నది అహంకారం కాదని, తెలంగాణ కోసం చచ్చేంత మమకారమని తెలిపారు. చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. సోషల్ మీడియా హడావిడి తప్ప క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పక్షానే ప్రజలు ఉన్నారని చెప్పారు.

తెలంగాణ మాడల్ అంటే?

సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య, అభివృద్ధి తెలంగాణ మాడల్ అని కేటీఆర్ వివరించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు మనకు ముగ్గురు సీఎంలు మాత్రమే గుర్తొస్తారని చెప్పారు. 'ప్రో బిజినెస్, ప్రో అర్బన్, ప్రో ఐటీ, ప్రో హైదరాబాద్ అనేవి చంద్రబాబు మాడల్. ప్రో రూరల్, ప్రో అగ్రికల్చర్, ప్రో పూర్ అనేవి రాజశేఖర్‌రెడ్డి విధానాలు. అన్ని రంగాల అభివృద్ధే సీఎం కేసీఆర్ మాడల్. ఇది అరుదైన సమతూకం. ప్రపంచంలోనే తెలంగాణ అంటే ప్రోగ్రెసివ్ స్టేట్. మన రియల్ ఎస్టేట్ గ్రోత్ కోసం ఒక్కరోజే పది జీవోలు తీసుకొచ్చాం. తెలంగాణలో నేడు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని పోగొట్టుకోకుండా ఈ ప్రగతి, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి. 25 ఏండ్లలో ఐటీ ఎగుమతి రూ.57 వేల కోట్లు ఉండె. 2021-22, 2022-23 మధ్య ఒక్క సంవత్సరంలోనే రూ.57 వేల కోట్ల గ్రోత్ వచ్చింది. 2014లో రూ.57 వేల కోట్లు ఉంటే.. 2014 నుంచి 2023 వరకు రూ.2.41 లక్షల కోట్లకు చేరింది. వరిధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి నంబర్‌వన్‌గా నిలిచాం. టీఎస్ ఐపాస్‌తో 27 వేల పరిశ్రమలకు అనుమతులిచ్చాం. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో 7.7 శాతం గ్రీన్ కవర్ పెరిగింది. పల్లె, పట్టణాలు కేసీఆర్ పాలనలో గొప్ప వృద్ధి సాధించాయి. తలసరి ఆదాయంలో రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచింది.

415 కిలోమీటర్ల మెట్రో

హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించిందని, ఇంకా సాధించాల్సింది చాలా ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫ్యూచర్ రెడీ హైదరాబాద్ పేరు తో వచ్చే ఐదు నుంచి పదేండ్లలో 13 కీలకాంశాలను పరిగణనలోకి తీసుకొని అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్రం వచ్చి వందేండ్లు పూర్తవుతుందని, ఆలోగా భవిష్యత్ తరాలకు కొత్త హైదరాబాద్‌ను అందివ్వాలన్నదే తమ లక్ష్యమని చెప్పా రు. హైదరాబాద్‌లో నిరంతర నీటి సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మెట్రో రైల్ నెట్‌వర్క్‌ను రాబోయే పదేండ్లల్లో మూడు దశల్లో 415 కిలోమీటర్లకు విస్తరిస్తామన్నారు. రాష్ట్రం నలుమూలలకు గంట వ్యవధిలోనే చేరుకోవడం, విజయవాడ-హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గించేందుకు గంటకు 150 కిలోమీటర్ల వేగంతో నడిచే స్పీడ్ రైళ్లను అందుబాటులోకి తేవటం తమ లక్ష్యమని వివరించారు. ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టం (ఆర్‌ఆర్‌టీఎస్) అందుబాటులోకి తెచ్చే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రెం డు తెలుగు రాష్ట్రాలకు మేలు జరిగేలా దాదాపు 790 కిలోమీటర్ల మేర కారిడార్లను గుర్తించామని తెలిపారు. ఓఆర్‌ఆర్-ఆర్‌ఆర్‌ఆర్ మధ్యలో 500 నుంచి 1000 ఎకరాల్లో శాటిలైట్ టౌన్‌షిప్ పాలసీ సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చే స్థాయికి హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని బీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు.

ధరణిలో సమస్యల పరిష్కారానికి నిపుణుల కమిటీ

కొత్త విధానాలను ప్రవేశపెట్టే తొలి రోజుల్లో బాలరిష్టాలు తప్పవని, ధరణిలో చాలా వరకు సమస్యలను పరిష్కరించామని కేటీఆర్ తెలిపారు. ధరణి రాకతో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. భూ రికార్డుల

## నేడు రాజస్థాన్‌లో పోలింగ్

జైపూర్, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ భవితవ్యం ఏమిటో తేల్చేందుకు రాజస్థాన్ ఓటర్లు సిద్ధమయ్యారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 199 స్థానాలకు పోలింగ్ జరగనుంది. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలతో పాటు కొత్తగా ప్రకటించిన ఏడు గ్యారెంటీల గురించి అధికార కాంగ్రెస్ విస్తృత ప్రచారం నిర్వహించింది. మహిళలపై నేరాలు, అవినీతి, పేపర్ల లీకేజీ అంశాలను బీజేపీ తన ప్రచారాస్త్రాలుగా మార్చుకొంది.

బీజేపీ 59 మంది సిట్టింగ్‌లకు టికెట్లివ్వగా.. కాంగ్రెస్ పార్టీ 97 మంది ఎమ్మెల్యేలను మళ్లీ బరిలో నిలిపింది. పోటీ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్యనే ఉన్నా.. సీపీఎం, ఆర్ఎల్‌పీ, భారత్ ఆదివాసీ పార్టీ, భారతీయ ట్రైబల్ పార్టీ, ఆప్, ఎంఐఎం కూడా బరిలో నిలిచాయి. కాంగ్రెస్, బీజేపీలకు 40 స్థానాల్లో రెబెల్స్ నుంచి పోటీ ఎదురవుతున్నది. రాష్ట్రంలోని మొత్తం 5.25 కోట్ల ఓటర్లలో 18-30 ఏండ్ల వయసు కలిగిన యువత 1.70 కోట్ల మంది ఉన్నారు.

## విమానాలకు సిగ్నల్ ముప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 24: పౌర విమానాలకు పశ్చిమ ఆసియాలో తీవ్ర ముప్పు పొంచి ఉన్నదని విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) హెచ్చరికలు జారీచేసింది. ఇరాన్, ఉత్తర ఇరాక్, అజర్‌బైజాన్ ప్రాంతంలో పౌర విమానాలు తరుచూ జీపీఎస్ సంకేతాలను కోల్పోయి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నాయని తెలిపింది. ఈ ప్రాంతంలో విమానాల నేవిగేషన్ వ్యవస్థలు తరుచూ ఆగిపోతున్నాయని, ఇది తీవ్ర ప్రమాదాలకు దారితీయొచ్చని హెచ్చరించింది. 'గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (జీఎన్ఎస్ఎస్) నివేదికను బట్టి ఏవియేషన్ పరిశ్రమ కొత్త తరమైన జామింగ్, స్పూఫింగ్ ప్రమాదాలతో కొట్టుమిట్టాడుతున్నది. పశ్చిమ ఆసియా గగనతలంపై ప్రమాదకర జోక్యం ఇటీవల పెరుగుతున్నది' అని పేర్కొన్నది. నేవిగేషన్ వ్యవస్థను జామ్ చేయకుండా చర్యలు చేపట్టాల్సి ఉన్నదని తెలిపింది. గత నెలలో పశ్చిమ ఆసియా గగనతలంలో చాలా పౌర విమానాలు ఎలాంటి జీపీఎస్ అనుసంధానం లేకుండా గుడ్డిగా ప్రయాణించాయని వెల్లడించింది.

స్పూఫ్ సిగ్నల్ ఎలా పనిచేస్తుంది?

విమానం గాల్లోకి లేచినది మొదలు.. మళ్లీ నేలపైకి దిగేవరకు దానికి ఎటు వెళ్లాలి? ఏ మార్గంలో వెళ్లాలి అనేది మార్గదర్శనం చేసేది జీపీఎస్ వ్యవస్థనే. ఈ వ్యవస్థ లేకపోతే చీకట్లో ప్రయాణించినట్టే.. ఇంతటి కీలక వ్యవస్థ పశ్చిమ ఆసియాలో కొన్నిసార్లు విఫలమవుతున్నది. ఇరాన్, ఇరాక్, అజర్‌బైజాన్ గగనతలంలోకి విమానాలు ప్రవేశించగానే ఓ నకిలీ జీపీఎస్ సిగ్నల్ విమానాలకు అందుతున్నది. ఇది విమానంలోని జీపీఎస్ వ్యవస్థను ఏమారుస్తున్నది. వెళ్లాల్సిన మార్గాన్ని వదిలి వందల కిలోమీటర్ల దూరం వేరే మార్గంలో ప్రయాణిస్తున్నట్టు భ్రమింపజేస్తున్నది. ఆ సిగ్నల్ కూడా శక్తిమంతంగా ఉంటుండటంతో విమానంలోని జీపీఎస్ వ్యవస్థ గందరగోళంలో పడిపోతున్నది. అలా కొన్ని నిమిషాల్లోనే ఇనెర్షియల్ రిఫరెన్స్ సిస్టమ్ (ఐఆర్ఎస్) నియంత్రణ కోల్పోతున్నది. ఆ వెంటనే విమానం భూమిపై నుంచి తన నిజమైన జీపీఎస్ సిగ్నల్ కోల్పోతున్నది. దీనివల్ల విమానం చుక్కాని లేని నావలాగా ఆకాశంలో తన మార్గాన్ని వదిలి మరో దిశకు ప్రయాణిస్తున్నది. ఆ ప్రాంతాల్లో అంతర్యుద్ధ వాతావరణం ఉండటంతో భారీ ఆయుధ వ్యవస్థలు మోహరించినట్టు తెలుస్తున్నదని, వాటి నుంచే ఈ నకిలీ జీపీఎస్ సిగ్నళ్లు వస్తుండవచ్చని పేర్కొన్నది.

## సోషల్‌మీడియాను షేక్ చేస్తున్న హైదరాబాద్ అభివృద్ధి..

**హైదరాబాద్ నవంబర్ 24 :**

హైదరాబాద్ అభివృద్ధి సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. పదేండ్లలో మారిన నగర ఇమేజ్‌ను విశ్వవ్యాప్తంగా చాటి చెప్పేందుకు నెటిజన్లు ప్రతి రోజూ వందలాది ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు. హ్యాష్‌ట్యాగ్.. హైదరాబాద్ అంటూ యూ ట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ చేస్తున్నారు.యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్%ొా% ఇలా సోషల్ మీడియా వేదిక ఏదైనా సరే ఒక్కటే చర్చ హైదరాబాద్. మహానగరంలో గత పదేండ్లలో జరిగిన అభివృద్ధి, మారిన నగర రూపురేఖల ఫొటోలు సోషల్‌మీడియాను ముంచెత్తుతున్నాయి. నగరాభివృద్ధికి ఫిదా అయిన నెటిజన్లు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన అభివృద్ధిపై చర్చించుకుంటున్నారు. మెట్రో రైలు, సచివాలయం, కేబుల్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్లు, ఐటీ కారిడార్, రహదారులు, పార్కుల ఫొటోలు, వీడియోలను పంచుకుంటున్నారు. ట్విట్టర్‌లో 'బ్రాండ్ హైదరాబాద్' హ్యాష్‌ట్యాగ్‌ను ట్రెండింగ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ కు మాదిగలు అండగా నిలవాలి..

**జిల్లాలో 10కి10 కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి..**
**మాదిగలను విస్మరించిన బీఆర్ఎస్ బుద్ధి చెప్పండి..**
**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**



గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దళిత ముఖ్యమంత్రి హామీ నుండి, దళితుడికి మూడు ఎకరాలు భూమి, డబుల్ బెడ్ రూమ్ లు, ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించి మాదిగల అభివృద్ధికి అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో మాదిగలను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పేవిధంగా ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలిచేవిధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మంద కృష్ణమాదిగ చేతకాదని, నేనే చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి రాష్ట్రంలో మాదిగలకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. కేవలం మాదిగ కాబట్టే తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుండి తొలగించారని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను ఓట్ల కోసమే వాడుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశాడన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఒక్క జిల్లా అధ్యక్ష పదవిని కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. అవకాశం ఉన్నప్పటికీ యూనివర్సిటీలలో వైస్ ఛాన్సులర్ గాని, జిల్లా పరిషత్ చైర్మన్ గాని మాదిగలకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ డిజిపి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ కేవలం మాదిగ సామాజిక వర్గం కావడం వల్లనే ఇవ్వలేదన్నారు.వర్గీకరణ చేస్తామని ప్రధాని మోడీ చెప్పి మళ్లీ కమిటీ వేయడం కాలయాపన కోసమేనన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే ఈ హామీలు ఇస్తున్నారని విమర్శించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే డిసెంబర్ 4 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. కేవలం 3, 4 చోట్ల గెలిచే అవకాశం ఉన్న బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తుందన్నారు. బిసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ పేరుతో అటు బీసీలను ఇటు ఎస్సీలను ఎలక్షన్లకు వాడుకుంటుందని విమర్శించారు.నెలరోజులో ఇళ్ల స్థలాలు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి జర్నలిస్టులనే మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. అందుకే బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలన్నారు. ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రవీంద్ర బాబు, రాకేష్ చంద్ర, కాంపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీయే

**చేగూర్తి గ్రామం, ప్రియదర్శిని కాలనీలలో కాంగ్రెస్ ప్రచారం**
**కుటుంబాల అభివృద్ధియే కాంగ్రెస్ లక్ష్యం, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రతి కుటుంబానికి ఆదుకోవడానికి**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్**





**కరీంనగర్ జిల్లా బ్యూరో,24 నవంబర్ (అక్షరం న్యూస్):**
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేగుర్తి గ్రామం, ప్రియదర్శిని కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు అధికారపక్ష, మరియు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరుతుండడంతో కరీంనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగర వేయడం ఖయమేనని, తెలంగాణ లో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్సే అని ధీమా వ్యక్తం చేశారు. అలాగే సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి,కుటుంబాల అభివృద్ధియే కాంగ్రెస్ లక్ష్యం, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రతి కుటుంబానికి ఆదుకోవడానికి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఏకకాలంలో రుణమాఫీ, నిరుద్యోగ భృతి వంటి హామీలను సీఎం కేసీఆర్ మర్చిపోయారని తెలిపారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఎమ్మెల్యే, మంత్రి గంగుల నిలిచాడన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని, 500 రూపాయలకే సిలిండర్ అందిస్తామన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం అని తెలిపారు ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహ పథకం కింద 5 లక్షల రూపాయల సహాయం అందిస్తామని పేర్కొన్నారు బిఆర్ఎస్ పార్టీ ఈ పదేళ్లలో ఏలాంటి అభివృద్ధి చేయలేదని, కుటుంబాలు బాగుపడితేనే అభివృద్ధి, కాంగ్రెస్ పథకాలు పేద కుటుంబాలను మరియు అన్ని వర్గాలకు మేలు చేసే పథకాలు కాంగ్రెస్ పార్టీ అదిస్తుంది, మనం గెలుస్తున్నాం తప్పక అందరికీ అండగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు బచవేని మల్లేశం యాదవ్, గ్రామ అధ్యక్షులు కాల్వ అంజయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్.బి. ఐ.టి.లో ఫ్లాగ్ డే సందర్భంగా విరాళాల సేకరణ..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**
ఖమ్మం ఎస్.బి. ఐ.టి. కళాశాలలో ఎన్.సి.సి.ఫ్లాగ్ డే సందర్భంగా శుక్రవారం విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా ఎన్.సి.సి.క్యాడెట్లకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గుండాల ధాత్రి తో పాటు పలువురు విద్యార్థులు తమ విరాళాల ను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాల కు అండ గా ఉంటూ ఎల్లవేళలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. భవిష్యత్ లో కూడా ఇటువంటి కార్యక్రమాల కు యాజమాన్యం అండగా ఉంటుందని వెల్లడించారు. తమ విద్యార్థులు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతూ సమాజంలో తమ పాత్ర ను నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల కు యాజమాన్యం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి మద్దతుగా గడపగడప ప్రచారం...

**మెదక్, బ్యూరో/ హత్నూర/ నవంబర్,24( అక్షరం న్యూస్):**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో నర్సాపూర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ పథకాలపై తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు కిషోర్ మండల నాయకులు సాజిద్ అలీ మండల మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు హబీబ్ బాబా ఇర్షద్ ఖాన్ శ్రవణ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.


## బ్రిడ్జి సదస్సుకు యస్.బి.ఐ.టి. కి ఆహ్వానం..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**
ఖమ్మం స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు డిసెంబర్ 20న జరగబోయే 55వ బ్రిడ్జి సదస్సుకు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆహ్వాన పత్రికను ప్రత్యేకంగా అందించేందుకు ఐసీటీ అకాడమీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శరవాణన్ శుక్రవారం కళాశాలను సందర్శించి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణను మర్యాద పూర్వకంగా కలిసారు.కళాశాలలను మరియు కార్పోరేట్ సంస్థలను అనుసంధానం చేసేందుకు నిర్వహించే ఈ బ్రిడ్జ్ సదస్సు వల్ల విద్యార్హతలు కలిగిన విద్యార్థులకు ఉద్యోగాల అన్వేషణకు ఒక వారధిగా ఉపయోగపడుతుందని శరవాణన్ పేర్కొన్నారు.తమ కళాశాలకు ఆహ్వానం అందడం పట్ల కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆనందం వ్యక్తం చేసారు. ఈ సదస్సు తమ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఒక మంచి పరిణామం అని వారు అభిప్రాయపడ్డారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్టాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు భవిష్యత్తులో మరిన్ని జరగాలని, తమ కళాశాల గతంలోలాగే క్యాంపస్ ప్లేస్మెంట్స్ జిల్లాలో అగ్రగామిగా నిలుస్తుందని ఆశించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐసిటి అకాడమీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శరవాణన్, రాష్ట్ర హెడ్ బి. గోపాల్, ఐసిటీ రిలేషన్ షిప్ మేనేజర్ యస్.కె. గౌస్పషా, కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా" అమిత్ బిందాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్. గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు. డా" యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి బీఆర్ఎస్ లో చేరిన 100 కుటుంబాలు..

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పువ్వాడ..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24( అక్షరంన్యూస్)**
ఖమ్మం కార్పొరేషన్ నుండి తెలుగుదేశం పార్టీ నుండి పెద్ద ఎత్తున దాదాపు 100 కుటుంబాలు ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో చల్లగుండ్ల లెనిన్ తో పాటు రావూరి సత్యనారాయణ, జూకంటి శంకర్, శివరాం, పసుపులేటి గణేష్, చాల్లగుండ్ల జ్యోతి, తాటికొండ విజయ్, తాటికొండ రవీంద్ర చారి, రాయల రవి చంద్ర, తెన్నేటి ప్రభాకర్ రావు, తాటికొండ రవి, ఉరిమెళ్ళ హర్షవర్ధన్, వి భాస్కర్, కిలారు రమేష్, వేముల రమేష్, బాబు, తుమ్మలపల్లి మోహన్ రావు, పాండు, రమా కొత్తపల్లి, నాగమణి, కొరకొప్పుల రమేష్, బానోత్ శ్రీనివాస్, కిన్నెర నరేష్, యం. నాగరాజు, పాపగంటి రమేష్, కె. రవి, పరిటాల లింగరాజు, మోరంపుల పుల్లారావు, కె సుధాకర్ తదితరులు ఉన్నారు.
ఖమ్మం నగర అభివృద్ధి అగకుడడు.. కొనసాగాలని ఉదేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు. ఖమ్మంలో జరిగిన అభివృద్ధి గతంలో ఎప్పుడూ జరగలేదని, అజయ్ కుమార్ నాయకత్వంలోనే మరింత అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకంతో నేడు వారితో కలిసి పని చేయాలని చేరామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో అజయ్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గడపగడపకు ప్రచారాన్ని ముమ్మరం చేసిన.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ హార్వెస్ట్ స్కూల్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ ల కరపత్రం పంచుతూ.. రాబోవు అసెంబ్లీఎన్నికలలో హస్తము గుర్తుపైన ఓటు వేసి ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉద్యమకారుల ఫోరం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదవాళ్లకు ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడం కోసం 5లక్షలు రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ బచ్చల పద్మాచరి,కామ ప్రభాకర్, బోడ వీరన్న, భూక్యా శ్రీనివాస్ నాయక్,బట్టు రాజేందర్ నాయక్, షేక్ మస్తాన్, బాసాటీ హనుమంతరావు, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, నరసింహరావు, ప్రణయ్, సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి వజ్జ సమ్మక్కను గెలిపిద్దాం


**భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన సిపిఐఏంఎల్ న్యూ డెమోక్రసి**
**బిఆర్ఎస్ పార్టీనీ ,హిందుత్వ బిజెపిని ప్రతిపక్ష పార్టీలను ఓడించండి**
**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు**
**సాధినేని వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపు**




**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 24/అక్షరం న్యూస్:-**
సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్త గూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముష్మి గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీని ప్రారం భించి లడాయిగడ్డ, లక్ష్మీపురం, ఎద్దులపల్లి రాంపురం,ఓటాయి, పొగుళ్ల పల్లి,తదితర గ్రామాల నుండి బైక్ ర్యాలీ చేసి స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ ముగింపు సభను నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,గత పది సంవ త్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న టిఆర్ఎస్ పార్టీ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ప్రజలకు రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని అధికారం పేరుతోటి 10 సంవత్సరాల పా టు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి తీవ్రమైన ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించి ప్రాజె క్టుల,పరిశ్రమల,మిషన్ భగీరథ పేర్లతోటి లక్షల కోట్లు అక్రమం గా సంపాదించుకొని రాష్ట్ర వ్యా ప్తంగా ఉన్న 30 లక్షల నిరుద్యో గులకు కుచ్చుటోపి పెట్టి నిరాశ నిస్పృహలు మిగిల్చిన టిఆర్ఎ స్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిం చాలని అదేవిధంగా కేంద్రంలో బిజెపి పార్టీ హిందుత్వ ఫాసిస్టు విధానాలను ప్రజల్లోకి తీసుకు వచ్చి మతాల పేరుతో కులాల పేరుతో ప్రజల మధ్య వైశా ల్యాలు సృష్టించి మతోన్మాద భావజాలాన్ని దేశవ్యాప్తంగా రుద్దుతూ ప్రజలను మోసం చేస్తున్న నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వాన్ని వారు అవలం బిస్తున్న మతోన్మాద కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానా లను ప్రజలు అర్థం చేసుకోని ప్రత్యక్ష పార్టీలను ఓడించి నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ ఎంఎల్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ వజ్జ సమ్మక్కను గెలిపించాలని వారు ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబా బాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కామ్రేడ్ వజ్జ సమ్మక్క,ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మామిడాల బిక్షపతి,బుర్కా వెంకటన్న, శ్రీశైలం,యాదగిరి యుగంధర్,పిట్టల దేవేందర్, గజ్జి సోమన్న, బుర్కా బుచ్చి రాములు,గట్టి సురేందర్,రాసమల్ల శ్రీనివాస్, పసునూరి రాజమల్లు,కల్తీ వెంకన్న,పూనెం మోహన్ రావు, పాల్గొన్నారు,

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పూవ్వాళ్ళ దుర్గాప్రసాద్**
**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్**
**-రోడ్ షోలో ప్రజలు మహిళలు నీరాజనం..**
**గ్రామ గ్రామాన ఘన స్వాగతం పలికిన.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..**





**ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం, తాటిపూడి, అష్టగుర్తి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారంలో దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు . తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు తారుమారవుతాయి అన్నారు ఇందిరమ్మ రాజ్యం రావటం ఖాయమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం అని అన్నారు. సోమవరం తాటిపూడి గ్రామాలలో పలు పార్టీలకు చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోష్టాల్లో 15 కుటుంబాలుమదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక..

**ఖమ్మం/వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)**
వైరా మండలం కొష్టాల గ్రామంలో 15 కుటుంబాలు వైరా నియోజకవర్గ బి.ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్, మడిపల్లి కృష్ణ ,మడిపల్లి నాని ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు బీఆర్ఎస్ లో చేరాయి. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బాణోత్ నరసింహారావు, మాలోత్ కొండలరావు ,వేముల బాలరాజు ,మాలోత్ రంజిత్, బొమ్మకంటి నరసింహారావు ,బొమ్మ కంటి సాయి ,బొమ్మకంటి తేజ ,వేముల మోహన్ రావు, వేముల శేఖర్ ,వేముల అశోక్ ,వేముల సురేష్ ,ఓర్సు వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# ప్రగతి పరుగులు ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే..

పదవి లేకపోయినా 5 సంవత్సరాలు మీతోనే ఉన్నాను..
మీ బిడ్డగా ఆదరించండి..
కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి..
ఏనుకూరు ఎన్నికల ప్రచారంలో
బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్



ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ప్రగతి పరుగులు ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని వైరా నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. శుక్రవారం ఏన్కూకూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బాణోత్ మాదన్ లాల్ కు ప్రతి గ్రామంలో ప్రజలు స్వాగతాం పలికారు. కోలాటం దృశ్యాలతో చిందులేశారు, మహిళలు హారతులు చేపట్టారు, అనంతరం పలు చోట్ల మదన్ లాల్ మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలు పదవి లేకపోయినా మీతోనే ఉన్న మీలో ఒకటిగా ఉన్నా మీ కుటుంబ సభ్యుడిగా ఉన్న అని అన్నారు. మీ ఇంటి బిడ్డల ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నా కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి చేసే భాగ్యం నాకు దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని సంవత్సరాల తరబడి ఉన్న పోడు భూముల సమస్యలను పరిష్కరించి పొడు పట్టాలిచ్చి రైతుబంధు అందించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గిరిజనేతర భూములకు కూడా త్వరలోనే మరల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాశ్వత



పరిష్కారం ముఖ్యమంత్రి కేసీఆర్ చూపుతారు అని తెలిపారు. పొడు సాగులుదారులపై పెట్టిన కేసులు సైతం ఎత్తివేయడం జరిగిందని గుర్తు చేశారు. మరింత అభివృద్ధి చేసేందుకు మరెన్నో సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేయడం జరిగిందని ,సౌభాగ్య లక్ష్మి పేరుతో ప్రతి మహిళ అకౌంట్లోకి నేరుగా ప్రతినెల 3000 రూపాయలు అందించడం జరుగుతుంది. ఆరోగ్య భీమా కింద ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది. రైతుబంధు 16 వేలకు పెంచడం పింఛన్లు 516 రూపాయలకు, వికలాంగుల పింఛన్లు 6000 రూపాయలకు పెంచడం జరుగుతుందన్నారు .ఆరోగ్యశ్రీ పెంచడం జరుగుతుందని ఇలా మరెన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందించనున్నారు .ఎన్నికలు వచ్చినప్పుడు వచ్చి మాయమాటలు చెప్పే రాజకీయ పార్టీలు నాయకులు నమ్మి మోసపోవద్దని ,తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజ్యం అనే నినాదాన్ని కేసీఆర్ చేసి చూపిస్తాన్నరు, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు, నిరంతరాయంగా కరెంటు, రైతు బంధు, రైతు బీమా అందించడంతోపాటు ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏన్కూరు మండలం సస్యశ్యామలం కానుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందని ఆయన తెలిపారు .మరోసారి వైరా నియోజకవర్గానికి సేవ చేసేందుకు కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, జిల్లా దిశా కమిటీ బాదావత్ బాలాజీ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, నమ వెంకయ్య, ఎంప్రాతి మోహన్రావు, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, చీటీ కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, పొన్నం హరికృష్ణ,కట్టా సత్యనారాయణ, అజ్మీర రైలు, భానోత్ ప్రసాద్, మాదినేని అశోక్, మాదినేని అశోక్, ఈశ్వర్ నాయక్, బాజీ,బానోత్ బాలాజీ, పూర్ణ కంటి నాగరాజు, కడియాల సుధాకర్,బేతుమల్ల వేణు,నజీర్,పటాన్ జలాల్ ఖాన్,గొంది రవి , అశోక్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశవాద రాజకీయాలను ఓడించండి

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి.. మాదినేని రమేష్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

నేటి రాజకీయాలు డబ్బు మద్యం లతో పూనుకున్నవి ఈ తరుణంలో నీతివంతమైన స్వచ్ఛమైన పరిపాలన కోసం సిపిఎం అభ్యర్థి నీ గెలిపించాలని సిపిఎం పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. తల్లాడ లో జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం పార్టీ అనేక ప్రజా ఉద్యమాలు చేసింది. ప్రధానంగా సాగునీటి కోసం రైతులు వ్యవసాయ కార్మికుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు. ప్రధానంగా తమ్మినేని పాదయాత్ర తర్వాత వెలుగులోకి వచ్చిన ప్రాజెక్టు దుమ్ముగూడెం ప్రాజెక్ట్ ఈ ప్రాజెక్టుకు 2005లో డిసెంబర్లో శంకుస్థాపన చేశారు. ఇంతవరకు ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కానందున ఈరోజు ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం పంటలు ఎండిపోవుటకు ఇప్పటి ముఖ్యమంత్రి ప్రధాన కారణమని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అధికారంలోకి వచ్చాక సంవత్సరంలో పూర్తి చేస్తా అని చెప్పారు. కానీ ఇప్పటికే ఆ ప్రాజెక్టు పూర్తి కాలేదు ఎన్నికలు రాగానే మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్న బిజెపి బీఆర్ఎస్ కాంగ్రెస్ నన్ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ అభ్యర్థి మాచర్ల భారతి మాట్లాడుతూ ఈ ఎన్నికలు అవినీతి నీతికి మధ్య జరుగుతున్న ఎన్నికలు నన్ను గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తి సమస్య పరిష్కారం మార్గానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరావు, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, తమ్మిశెట్టి శ్రీను, నల్లమోతు మోహన్ రావు, పులి వెంకట నరసయ్య, సేలం పకీరమ్మ, సత్తనపల్లి నరేష్, షేక్ మస్తాన్, నన్నేసాహెబ్, జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతుల ప్రత్యేక పూజలు..

తెలంగాణతో పాటు యావత్ భారతం
సుభిక్షంగా వర్ధిల్లాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు
చేసిన ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు
బీఆర్ఎస్ ఘన విజయం సాధించి, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలంటూ
కనకదుర్గాదేవిని వేడుకున్న ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు
శ్రీరామలింగేశ్వర సమేత విజయశంకర బాలకనకదుర్గాదేవి శివపంచాయతన
క్షేత్రాన్ని సందర్శించిన ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంలోని క్షేత్రంలో రాజగోపుర ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతులు,వారి కుమారుడు నిఖిల్ చంద్ర కోడలు అనీల..శృంగేరి వారి ఆశీస్సులతో రాజగోపుర శిఖర ప్రతిష్ఠ చేయించిన ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు.. తెలంగాణ మాదిరిగానే యావత్ భారతం సుభిక్షంగా వర్ధిల్లాలని కాంక్షిస్తూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు హోమగుండం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికలలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని కోరుతూ కనకదుర్గాదేవిని వారు వేడుకున్నారు.ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంలోని శ్రీరామలింగేశ్వర సమేత విజయశంకర బాలకనకదుర్గాదేవి శివపంచాయతన క్షేత్రాన్ని ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు వారి కుమారుడు నిఖిల్ చంద్ర కోడలు అనీలతో కలిసి శుక్రవారం సందర్శించారు.క్షేత్రంలో రాజగోపుర శిఖర ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం ఈనెల 20వ తేదీ నుంచి 24 వరకు వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా జరిగింది.పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ,నిఖల్ చంద్ర-అనీల తమ గాయత్రి గ్రానైట్స్ కంపెనీ పక్షాన శృంగేరి వారి ఆశీస్సులతో రాజగోపుర శిఖర ప్రతిష్ఠ చేయించారు.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో రవిచంద్ర-విజయలక్ష్మీ, నిఖిల్ చంద్ర-అనీల భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు.మాతృశ్రీ యోగినీమాత నేతృత్వంలో రాజగోపుర శిఖర ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది.రవిచంద్ర-విజయలక్ష్మీ, నిఖిల్ చంద్ర-అనీలకు వేద పండితులు ఆశీర్వచనాలు పలికి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, పూజారులను రవిచంద్ర శాలువాలతో సత్కరించారు.

## భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం...

ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)

సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ వైరా పట్టణంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి శ్రమ జీవుల పక్షాన నిజాయితీగా పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలని, చట్టసభల్లో కమ్యూనిస్టు ఉండాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలని కోరుతున్నారు. ఎర్రజెండా ముద్దు బిడ్డ భూక్యా వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, దేవబత్తిని లక్ష్మీతులసి, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కాయం

నన్నూ గెలిపిస్తే మంత్రిని అవుతా
ములుగు ప్రజల కష్టాలను తీర్చే సీతక్క ను అవుతా
ముఖ్యమైన శాఖకు మంత్రిని అయ్యి ప్రజా సమస్యలు తీరుస్తా
ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క



మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 24/అక్షరం న్యూస్:-

రాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రావడం ఖాయమని, నన్నూ గెలిపిస్తే మంత్రిని అవు తానని ములుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సీతక్క ధీమా వ్యక్తం చేశారు,శుక్రవారం నాడు ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సీతక్క కు అడుగడుగునా జనం నీరాజనం పడుతూ, బతుకమ్మలతో,కోలాటాలతో, గిరిజన సంప్రదాయ నృత్యాల తో, ఆయా గ్రామాలల్లో గ్రామస్తులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు, గుండంప ల్లి శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వ హించిన అనంతరం,ఆదిలక్ష్మి పురం,తిమ్మాపురం ,సాదిరెడ్డిపల్లి, కోనాపురం,గ్రామాలలో నిర్వ హించిన ఎన్నికల ప్రచారంలో సీతక్క మాట్లాడుతూ, కొత్తగూడ మండలంలో గిరిజనేతరులకు కూడా గత ప్రభుత్వం ఉన్నప్పుడు పట్టాలు ఉండేవాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజనేతరులకు ఉండబడిన పట్టాలను తొలగించిన ఘనత కేసీఆర్ దే నని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత ప్రతి ఒక్కరికి శాశ్వత పట్టాలు ఇప్పించే బాధ్యత నాదేనాని సీతక్క అన్నారు,వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తనను గెలి పిస్తే ఖచ్చితంగా ముఖ్యమైన శాఖకు మంత్రి నీ అవుతానని , గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టు బడి ఉంద ని,6 గ్యారంటీల పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని, ఆరు గ్యారెంటీ పథ కాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500లు, రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు,వ్యవసాయ కూలీలకు 12 వేలు,గృహజ్యోతి పథకంతో ప్రతి మహిళ కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు, యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డులు అమలు చేస్తామన్నారు,కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.రానున్న ఎన్నికలల్లో తనను అధిక మెజార్టీ తో గెలి పించాలని ప్రజలను కొరారు,ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి చల్ల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, జడ్పిటిసి పుల్సం పుష్పలత, ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, కొత్తగూడ ఎన్నికల ఇన్చార్జి జిల్లా నాయకులు లావణ్య వెంకన్న,బిట్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,కర్ర జనార్దన్ రెడ్డి, సుంకరబోయిన మొగిలి,సోలం వెంకన్న,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పిహెచ్సి ఆధ్వర్యంలో గ్రామాల ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

శుక్రవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముద్దనూరు, కుర్నవల్లి గ్రామాలలో డాక్టర్ రత్న మనోహర్ టిబి వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి అనేది ఒక అంటూ వ్యాధి గాలి తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది కావున ప్రతి ఒక్కరు కూడా టీబీ వ్యాధి లక్షణాలు గురించి తెలుసుకోవాలి. టీబీ వ్యాధి లక్షణాలు:- రెండు వారాలపై పడి దగ్గు కళ్ళే రావడం సాయంత్రం సమయంలో జ్వరం రావడం ఆకలి లేకపోవడం బరువు తగ్గడం వీటిలో ఏ ఒక్క లక్షణం ఉన్నా కూడా అశ్రద్ధ చేయకుండా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తమరు పరీక్షలు చేయించుకోవాలి అని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు అలాగే తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 57 రకాల రక్త పరీక్షలు ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలు వారి వెంట ఆధార్ ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిబి మోడల్ పర్సన్ పెద్ద పుల్లయ్య, టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్,ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.



## యాదవ కురుమలను నమ్మించి మోసం చేసిన కెసిఆర్ ను గద్దె దింపాలి..

అధిక మెజార్టీతో చేతి గుర్తుపై ఓటు వేసిపొంగులేటి శీనన్నను గెలిపించాలి..
పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

గత ఎన్నికలలో యాదవ కురుమలకు అనేక వాగ్దానాలు మాయమాటలు చెప్పి చివరకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిన కెసిఆర్ ను గద్దె దింపాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని అఖండ మెజారిటీతో గెలిపించాలని, పొంగులేటి ప్రధాన అనుచరడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు మరియు యాదవ కురుమల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మాట ఇస్తే మాట తప్పరని, యాదవుల బిడ్డను అని ఒకపక్క చెపుతూ, అక్రమంగా దౌర్జన్యంగా కేసులు పెట్టి జైలులో పంపించడం మరొకపక్క జరుగుతూ ఉందని, రజాకార్ల పాలనను గుర్తు చేస్తున్నారని అవసరం వచ్చినప్పుడు మాత్రమే గుర్తొస్తామని, ఏరోటి కాడ పాట ఆ రోటి కాడపాడే బి ఆర్ఎస్ నాయకులను ఓడించాల్సిన అవసరం ఉందని, యాదవ కురుమల తో పాటు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీకిమాత్రమే సాధ్యమవుతుందని, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నపూసల సీతరాములు, బమ్మిడి శ్రీనివాస్, మల్లెబోయిన శ్రీనివాసరావు మార్తి కోటి, మన్నే రవి కనక బండి రమేష్, చిలకల భూషయ్య మన్నే శ్రీను, బాలకృష్ణ కొండ ఉపేందర్, మన్నే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ల రంగారావుకు ఘనంగా సన్మానం.



ఖమ్మం/ వైరా నవంబర్ 24 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ పరిధిలోని రెబ్బవరం లో కాంగ్రెస్ పార్టీప్రచారంలో భాగంగా రెబ్బవరం కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్యాంపెనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ గా ఎన్నికైన కట్ల రంగారావు ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు సంఘ నాయకులు రెబ్బవరం మాజీ సర్పంచ్ గుత్తా కళావతి, గుత్తా రామారావు, గుత్తా సిద్ధు, వేణు, మున్నూరు కాపు నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో పడి మహిళ మృతి

రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /. అక్షరం న్యూస్/ నవంబర్ :24



ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామానికి చెందిన భూక్య శ్రావణి, తండ్రి నాజం, కులం లంబాడి, గ్రామ అల్మాస్ పూర్ అను ఆమె పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు, ఫిర్యాదు తల్లి (మృతురాలు) భూక్య లక్ష్మి, భర్త నాజం 40 సంవత్సరాలు, కులం లంబాడ, గ్రామం అల్మాస్ పూర్ తో ఫిర్యాది కలిసి గ్రామ శివారులో గల ఓర్రె వద్దకు చాపలు పట్టడానికి వెళ్లి, అక్కడ ఉన్న నీటిమడుగులో చీరతో చాపలు పడుతుండగా ఫిర్యాది యొక్క తల్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగిపోగా వెంటనే ఫిర్యాది తన దగ్గరి వారికి ఫోన్ చేసి పిలిపించి, నీటిలో మునిగి ఉన్న తన తల్లి ని బయటకు తీసి చూడగా తన తల్లి చనిపోయినదని, మధ్యాహ్నం 02:30 గంటలకు తన తల్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయినదని, తన తల్లి మరణం పైన ఎలాంటి అనుమానం లేదని దరఖాస్తు ఇవ్వగా, ఎస్ఐ ఎన్ రమాకాంత్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపినారు.

## తీన్మార్ మల్లన్న టీం నుండి బీఆర్ఎస్ లోకి చేరికలు



బచ్చన్నపేట/నవంబర్25/అక్షరం న్యూస్:

తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా అధ్యక్షులు తుప్పతి శ్రీనివాస్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు బందు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణ రెడ్డి, నాయకులు గూడ సిద్ధారెడ్డి, కంసాని మహేందర్ రెడ్డి, తుప్పతి భాస్కర్, ఐలయ్య, పరిదే మల్లేష్, గద్ద శ్రీను, జూకంటి కిష్టయ్య, జూల కృష్ణ, గద్ద కనకయ్య, పార్టీలో చేరిన వారు గండి ప్రవీణ్, శ్రీశైలం, పొదల సంపత్, స్వామి, భాస్కర్,అర్జున్, రాజు, మహేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు చూసి ఆదరించండి....

- బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్...
- పల్లా గెలుపు కోసం బిఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం...





బచ్చన్నపేట/నవంబర్25/అక్షరం న్యూస్:

బిఆర్ఎస్ పార్టీ పాలన లో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆదరించాలని కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తొమ్మిదిన్నరేండ్లలో బిఆర్ఎస్ హయాం లో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి, బాపిరాజు, గాలి తిరుపతి, అంజయ్య, ఆగం రెడ్డి, చల్ల అనిల్ రెడ్డి, బందెల రాజు, నర్రా దామోదర్ రెడ్డి, రమేష్ రెడ్డి, కంతి భాస్కర్, భాస్కర్ గౌడ్, సంతోష్ గౌడ్, రాజమౌళి, అంబాదాస్, జక్కుల ప్రశాంత్, వినోద్, నరేష్, వేణు, సతీష్, సిద్దారెడ్డి, తిరుపతి, మహేష్ రెడ్డి, రాజు, లింగం తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రచారం జోరు..పల్లె పల్లెకు సురేష్ యాదవ్..

- ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.!
- లబ్బర్ స్టాంప్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి..





వరంగల్, నెక్కొండ, నవంబర్ 24, అక్షరం న్యూస్:

నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సురేష్ యాదవ్ శుక్రవారం నాడు నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోల్, సూరిపల్లి, గుండ్రపల్లి, గ్రామాలలో గడప గడపకు ప్రచారం చేశారు. అనంతరం ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. మీ అమూల్యమైన ఓటు లబ్బర్ స్టాంపు గుర్తుకు వేసి నన్ను గెలిపిస్తే ఎవరు చేయని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజల సైనికుడిలా ముందుండి ఎలాంటి సమస్య వచ్చిన క్షణంలో స్పందించి మీ సమస్య తీర్చడానికి మీ ముందుంటానని చెప్పారు.మన నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తను చేయబోతున్న అభివృద్ధి పథకాలను గురించి ప్రజలకి వివరించారు. నర్సంపేట నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నన్ను లబ్బర్ స్టాంప్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను సురేష్ యాదవ్ కోరారు. సురేష్ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు.

# ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గా ప్రచారం నిర్వహిస్తున్న కల్లెపెల్లి విజయ్ రాజ్

- చొప్పదండి పట్టణానికి చెందిన విజయ్ రాజ్
- చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం కి స్వతంత్ర అభ్యర్తి గా నామినేషన్ వేసాడు.
- గత అయిదు రోజుల నుంచి తన సొంత ఆటోలో ప్రచారం చేస్తున్న విజయ్ రాజ్
- చొప్పదండి పట్టణ నాయకులకు, యువత కు విజయ్ రాజ్ ఆదర్శం




చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 24 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం కి చొప్పదండి పట్టణానికి చెందిన కల్లెపెల్లి విజయ్ రాజ్ నామినేషన్ వేసి గత అయిదు రోజుల నుంచి తన సొంత ఆటోలో ప్రచారం నిర్వహిస్తున్నాడు.అసలు చొప్పదండి పట్టణం నుంచి చొప్పదండి నియోజకవర్గం కి ఇది వరకు ఎవరూ కూడా గుర్తింపు పొందిన పార్టీ నుంచి ఎవరూ కూడా నామినేషన్ వేసి పోటీలో నిలబడలేదు. కనీసం ఇండిపెండెంట్ గా అయినా నామినేషన్ వేసిన వారి సంఖ్య ను వేళ్ల మీద లెక్కబెట్టవచ్చును. ఇప్పటి వరకు జరిగిన మొత్తం ఎన్నికల్లో ఇద్దరు ముగ్గురు తప్పించి ఇండిపెండెంట్ గా కూడా ఎవరూ నామినేషన్ వేయలేదంటే అతిషయోక్తి కాదేమో.అయితే చొప్పదండి పట్టణానికి చెందిన విజయ్ రాజ్ మాత్రం చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం కి ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసి బెలూన్ గుర్తు పొంది గత అయిదు రోజుల నుంచి తన సొంత ఆటో కు తన ఫోటో, తన గుర్తు వున్న ఫ్లెక్సీ ని ఆటోకి కట్టుకుని తనే డ్రైవింగ్ చేసుకుంటూ ఆటోకు మైకు పెట్టుకుని ప్రచారం నిర్వహిస్తున్నాడు.ఇలా విజయ్ రాజ్ ఆటోలో ప్రచారం నిర్వాహిస్తుండడం తో చొప్పదండి పట్టణ ప్రజలు మన చొప్పదండి పట్టణానికి చెందిన వ్యక్తి ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసి ప్రచారం నిర్వహించడం నిజంగా గర్వకారణం గా ఉందని అనుకుంటున్నారు.నామినేషన్ వేసి ప్రచారం నిర్వహిస్తేనే ఇంత ఆనందంగా ఉందంటే నిజంగా భవిష్యత్ లో నైనా చొప్పదండి పట్టణం నుంచి ఎవరైనా ఎమ్మెల్యే గా గెలిస్తే ఇంకా ఎంతో ఆనందం గా ఉంటుందని ఇక్కడి ప్రజలు అనుకుంటున్నారు. ఇక్కడి చొప్పదండి పట్టణం లోని సమస్యలని ఇక్కడి స్థానిక వ్యక్తి అయితే అతనికి తమ సొంత వ్యక్తి లాగా చెప్పుకోవచ్చని, అలాగే ప్రజలకు అవసరము వున్న ఇక్కడ లేనటువంటి ప్రభుత్వ కార్యాలయం లను ఇక్కడి వ్యక్తి ఎమ్మెల్యే అయితే ఇక్కడ ఏర్పాటు చేయించుకోవచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.విజయ్ రాజ్ గతంలో 1995 లో చొప్పదండి మూడవ ఎంపీటీసీ నుండి టీడీపీ అభ్యర్తిగా కూడా పోటీ చేసినాడు. తర్వాత ఆటో నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగించాడు. ఇతని తండ్రి కల్లెపెల్లి ఏలీయా మొదలు చెప్పులు కుట్టుతూ చెప్పుల షాపు నడిపుతూ వ్యవసాయం కూడా చేసేవారు.తర్వాత రేషన్ షాప్ డీలర్ గా వున్నాడు. ఏలీయా ను అప్పట్లో డీలర్ ఏలీయా అనికూడా పిలిచేవారు. విజయ్ రాజ్ కూడా అతని తండ్రి యొక్క రేషన్ డీలర్ షాపు ని చూసుకునేవాడు. గత కొన్ని నెలలు విజయ్ రాజ్ చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా లోని ప్రధాన రోడ్డు పక్కన ఉదయం వాకింగ్ కి వెళ్లే వారి కోసం రాగి, అంబలి జావా స్థాల్ ని కూడా నడిపినాడు.విజయ్ రాజ్ చొప్పదండి లోని నాయకులకు, యువతకు ఆదర్శం గా నిలుస్తాడని ఆశిద్దాం.

# ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు 'జన' నీరాజనం

- ఏ గ్రామం వెళ్లినా అపూర్వ ఆదరణ
- వీరయ్యకు బ్రహ్మరథం పడుతున్న స్థానికులు
- కాంగ్రెస్ తోనే మేమంతా అంటున్న నియోజకవర్గ ప్రజలు .ప్రచారంలో దూసుకుపోతున్న పొదెం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 24/ అక్షరం న్యూస్ : భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన పొదెం వీరయ్యకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే వీరయ్య ఎన్నికల ప్రచారం గావించారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలో ఏ గ్రామం వెళ్లినా వీరయ్యకు అపూర్వ ఆదరణ కనిపిస్తోంది. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు నిర్వహించిన వీరయ్య ఎన్నికల ప్రచార గడువు దగ్గర పడుతుండటంతో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎక్కడికక్కడ అన్ని మండలాలు, గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేస్తూ ప్రజలను కలుస్తున్నారు. ఎక్కడికి అక్కడ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకత్వం చురుకుగా పని చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నియోజకవర్గ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంతోంది.నిజాయితీపరుడు, మూడు రంగుల జెండా అనే అంటిపెట్టుకొని చివరి వరకు కొనసాగిన మంచి చరిత్ర వీరయ్యకు ఉండటంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇక్కడ గెలిచేది పొదెం వీరయ్య అనే ధీమాతో స్థానికులు ఉన్నారు. కరోనా సమయంలో వీరయ్య ఈ ప్రాంతానికి చేసిన సేవ కూడా ప్రజలు గుర్తు చేస్తున్నారు. వరదల సందర్భంలో కూడా వరద సహాయం ప్రభుత్వం నుంచి వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు అందేలా వీరయ్య చేసిన కృషిని స్థానికులు ప్రశంసిస్తున్నారు.సుందర భద్రాద్రి ప్రగతిని సీఎం కేసీఆర్ చేపట్టకపోవడం, అసలు రామయ్య గుడినే కెసిఆర్, కేటీఆర్ దర్శించకపోవడం భద్రాచల పుణ్యక్షేత్రంలో ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. ఈ అంశంపై పొదెం పలుమార్లు లేవనెత్తటం, భద్రాద్రి రామయ్య పై పొదెం కున్న భక్తిని కూడా స్థానికులు వీరయ్యను ఎంతగానో విశ్వసిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే వీరయ్యను టార్గెట్ చేయడం, నిధులు ఇవ్వకపోవడం స్థానికుల్లో మొదటి నుంచి ఈ అంశమే చర్చ జరుగుతుంది. అందుకే ఈసారి దేశంలో కాంగ్రెస్, రాష్ట్రంలో కాంగ్రెస్, భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలవటం ఖాయమని స్థానిక ప్రజలు ఘంటాపదంగా నొక్కి వక్కానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి తప్పకుండా వీరయ్యను గెలిపించుకోవడం ద్వారా భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి వేగిరమవుతుందని స్థానికుల అభిప్రాయపడుతున్నారు. భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం పట్టణం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం,వాజేడు మండలాల్లో ప్రతి చోట వీరయ్య గెలిపే సాధ్యమన్న ప్రచారం హోరెత్తుతోంది. ఏ నోట విన్నా ఇదే మాట స్పష్టమవుతోంది. దీంతో ఇక వీరయ్య గెలుపు నల్లేరుపై నడికేనని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. గత ఎన్నికల్లో కేవలం 13 రోజుల్లోనే వీరయ్య గెలుపు సాధ్యమైందని, ఈసారి గతం కంటే డబల్ రెట్ల మెజారిటీ వీరయ్యకు వస్తుందని అందరూ అంచనా వేస్తున్నారు. రోజురోజుకు వీరయ్యకు అన్ని వర్గాల నుంచి మద్దతు కూడా పెరుగుతోంది. పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ తిరుగులేని రాజకీయ పార్టీగా ఆవిర్భవించింది.

# అంగరంగ వైభవంగా క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు..



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 24/ అక్షరం న్యూస్ : అహోబిల మఠం వేదికగా ఈరోజు క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు అంగరంగ వైభవం గా జరిగాయి. ఈసందర్భంగా అహోబిలమఠం ప్రధాన అర్చకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ సాగర మధనం నుండి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ఆవిర్భావం చెందిన రోజే ఈ క్షీరాబ్ది ద్వాదశి అని అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలనే సంకల్పం తో ప్రతి యేటా కార్తీక మాసం లో తొమ్మిది రోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా గత తొమ్మిది రోజులుగా అమ్మవారికి కుంకుమ పూజలు , మరియు శ్రీ మహాలక్ష్మి యాగాన్ని నిర్వహిం చడం జరిగినదని అన్నారు. నేడు ద్వాదశి ని పురస్కరించుకొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలను నిర్వహించి శ్రీ సుదర్శన సహిత లక్ష్మీ అమ్మవారి యాగాన్ని నిర్వహించి సుమారు 2000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అహోబిల మఠం ప్రధాన అర్చకులు డా. కృష్ణ చైతన్య స్వామి వేద పండితులు శ్రీనివాస శర్మ, శ్రీధర్ శర్మ, అర్చకులు పవన్, నవీన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలపండి...చేతి గుర్తుకు ఓటెయ్యండి..

- ఆటపాటలతో ఘన స్వాగతం పలికిన పోలంపల్లి గ్రామస్తులు
- హస్తం గుర్తుకే మా ఓటు అంటూ గర్జించిన గ్రామస్తులు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ సంక్షేమ పథకాలు... కవ్వంపల్లి
- సరైన నిర్ణయం తీసుకుందాం.... అభివృద్ధికి బాటలు వేసుకుందాం





కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 24 (అక్షరం న్యూస్) కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గం పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల ప్రచారానికి పార్టీ కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు.మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో బ్రహ్మరథం పడుతూ బాణా సంచాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు గుంటి మల్లేశం మాట్లాడుతూ కవ్వంపల్లి గెలుపు అభ్యర్థిని ఎంపిక చేసినప్పుడే ఖాయమైందని మెజార్టీ కోసమే కార్యకర్తలు పనిచేయాలన్నారు.కవ్వంపల్లి గెలుపుతో పోలంపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓట్లు మాత్రం చేతు గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన 6 గ్యారెంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని నమ్మాలని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు. నిరంకుశ పాలనకు చరమగీతం పడే రోజులు దగ్గర పడ్డాయిన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సిపిఐ పార్టీ శ్రేణులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ గెలిపిస్తే బలవంతులదే రాజ్యం





వరంగల్ జిల్లా /జే పి ఎన్ రోడ్డు /అక్షరం న్యూస్ :వరంగల్ తూర్పునియోజకవర్గం లోని డివిజన్ 27, 28 పోస్టాఫీస్, చౌరస్తా, జెపిఎన్ రోడ్, సత్య హాస్పిటల్, ప్రింటింగ్ ప్రెస్ లైన్, రాధిక టాకీస్ ప్రాంతంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు విస్తృత ప్రచారం నిర్వహించాడు. అన్ని వర్గాల వారు తనకు ఓటు వేసి ఆశీర్వదించాల్సిందిగా కోరాడు.ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ... ప్రజల ఆదరణ పొందడంలో బిజెపి ముందు వరసలో ఉందన్నాడు. ఏ ప్రాంతానికి వెల్లినా ప్రజల నుంచి విశేష స్పందన, మద్దతు లబిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండు మూడు స్థానాల కోసం పోటీ పడుతున్నారని జోస్యం చెప్పారు. కమల దళం ఇంకా పుంజుకునేందుకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంకా కష్టపడాలని.. నియోజకవర్గంలో ఎట్టిపరిస్తితుల్లోనూ కాషాయ జెండా ఎగురవేయాలని కోరాడు.నియోజకవర్గంలో అవినీతి పాలన పోవాలన్న, రౌడీయిజం, దౌర్జన్యాలు తగ్గాలన్నా బిజెపి ఓటువేయాలని ప్రాదేయపడ్డాడు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే రౌడీయిజాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తానన్నారు. ప్రజలు నాయకులను చూసి బయపడే పరిస్థితిని పూర్తిగా మారుస్తానన్నాడు. తనకు అధికారం పొంది పెత్తనం చేయాలని, విలాసవంతమైన జీవితం గడపాలని, కోట్లు సంపాదించాలనే ఆశలు లేవన్నాడు. ప్రజల మధ్యలోనే వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సమస్యలను తీరిస్తేనే తృప్తి కలుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతోందని, మన రాష్ట్రంలో మాత్రం కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించాడు. అందుకే ఈ సారి మన రాష్ట్రంలో, మన తూర్పు నియోజకవర్గంలో బిజెపి ని అత్యదిక మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలను కోరాడు. కేంద్రంలో మరో సారి బిజెపి ప్రభుత్వం వస్తుందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశాడు. నిత్యం రద్దీగా ఉండే చౌరస్తా ప్రాంతాన్ని సుందరంగాతీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని దారులు కాంగ్రెస్ వైపు కే..

### కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 24

(అక్షరం న్యూస్) ఓదెల మండలం హరిపురం గ్రామనికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసారపు ఐలయ్య గౌడ్ , గొర్లాకాపర్ల సంగం గ్రామ అధ్యక్షులు కిష్టస్వామి , బీజేపీ నాయకులు గుండేటి శంకర్ , అసరి ఎర్రయ్య యాదవ సంగం నాయకులు గుండేటి శంకర్, ఉద్యమకారుడు మడిపెల్లి శంకర్, ఈద శంకర్, గుండేటి ముత్యాలు, బండి తిరుపతి, యూత్ నాయకులు గుండేటి రాహుల్, గుండేటి రవి, గుండేటి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన విజ్జన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ నాపై నమ్మకంతో వాటిపై అభిమానంతో ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని అభిమానిస్తున్న మీ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని మీరంతా పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడి లాగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అచ్చేలా పనిచేయాలని సూచించారు ఈ నేల 30తారీకు రోజున జరిగే ఎన్నికల్లో హరిపురంలో భారీ మెజారిటీ రావాలని , కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ , సీనియర్ నాయకులు ఏడవెల్లి విజయపాల్ రెడ్డి ,గ్రామశాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ , గాజుల శివశంకర్ ,అటెపెల్లి రాజు ,గుండేటి శ్రీకాంత్ ,తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లో చేరిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం

### ఎమ్మెల్సీ,మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమక్షంలో చేరిక

చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 24 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం గురువారం రోజున ఎమ్మెల్సీ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చొప్పదండి పట్టణానికి చెందిన ముద్దం మల్లేశం హైదరాబాద్ లో బీసీఏ డిగ్రీ చేసి, తర్వాత హైదరాబాద్ లో ఎంబీఏ చదివి కొన్ని సంవత్సరాలు సాఫ్ట్ వేర్ జాబ్ చేసి రాజకీయాలు, ప్రజా సేవ లో ఆయనకు వున్న ఆసక్తి కారణం గా సాఫ్ట్ వేర్ ఉద్యోగం ని వదులుకొని చొప్పదండి పట్టణానికి వచ్చి 2014 లో చొప్పదండి పట్టణం లోని నాలుగవ ఎంపీటీసీ స్థానానికి పోటీ చేసి గెలుపొందినాడు. మళ్లీ 2020 లో చొప్పదండి మున్సిపాలిటీలోని 4 వార్డు కౌన్సిలర్ గా అతని సతీమణి పోటీ చేసి ఓడిపోయినారు. మున్సిపల్ ఎన్నికల వెంటనే సహకార సంఘం ఎన్నికలు రావటం తో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గా ఎన్నికయి చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడ్డాడు. ముద్దం మల్లేశం తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ మేడిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బ్యాట్ జోరు...



రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/ నవంబర్ 24 (అక్షరం న్యూస్): రంగంపేట గ్రామం నుండి మొదలుకొని వన్ పల్లి గ్రామం వరకు లభిశెట్టి శ్రీనివాస్ రోడ్ షో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి ఎక్కడ కూడా కనిపించలేదు కావున మీ బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న మీరు నాకు ఒక్క అవకాశం ఇచ్చి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాను. అని అన్నారు ఈ కార్యక్రమంలో, సంజీవ్ ,సతీష్, సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో వైభవంగా సంతోషిమాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

### అమ్మవారి దయ ఉంటే అన్ని ఐశ్వర్యాలు ఉన్నట్టే.



నాగర్ కర్నూల్ నవంబర్ 24(అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం అవరణ లో శుక్రవారం నాడు ఉదయం రేవతి నక్షత్ర యుక్తంగా నూతనంగా శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ వారిచే శ్రీ సంతోషిమాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ,ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు శాస్త్రోక్తంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే నిర్వహించినట్లు వేద పండితులు పట్నం సురేష్ శర్మ తెలిపారు.ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయ ఉంటే అన్ని ఐశ్వర్యాలు ఉన్నట్టే అని అన్నారు.సంతోషిమాత అమ్మవారిని



నియమ నిష్ఠలతో పూజించిన వారికి సకల ఐశ్వర్యాలు ప్రాప్తిస్తాయని అన్నారు.గత మూడు రోజులుగా విగ్రహ,ప్రాణ ప్రతిష్టకు సంబంధిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషిమాత దేవాలయ కమిటీ మహిళలచే లలితా సహస్ర పారాయణం సామూహికంగా చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు పంపిణీతో పాటు,సామూహిక భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో మోల్గర వేణుగోపాల్ రావు సుజాతమ్మ, ప్రభాకర్ భాగ్యమ్మ,శ్రీనివాసులు శ్రీదేవి,రాచర్ల శివకుమార్ అరుణ, పి.సురేందర్ రెడ్డి రాజేశ్వరి,కొండల్ రెడ్డి స్వప్న రెడ్డి దంపతులు ప్రతిష్ట ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లలితా సహస్ర పారాయణ కమిటీ సభ్యులు,ఓంనగర్ కాలనీవాసులు, వివిధ ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



## కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం...

నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 24 (అక్షరం న్యూస్).

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారెంటీ ప్రజా ఆకర్షిత పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మండల పార్టీ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జుక్కల్ నియోజక వర్గం ముస్లిం సమావేశం 27వ తేదీన నిర్వహణ కలిం పటేల్

మద్నూర్ / నవంబర్ 24(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గం ముస్లిం మైనారిటీ సమావేశం బిచ్కుంద కేంద్రంలో 27న నిర్వహించడం జరుగుతుందని కలీం పటేల్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. శుక్రవారం రోజున మద్నూర్ మండల మైనారిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉమ్మడి మద్నూర్, డో%శీ%గ్లీ మండలాల నుండి ముస్లిం కార్యకర్తలు సమావేశంలో పాల్గొనాలని కోరారు. జుక్కల్ బి. ఆర్. ఎస్. అభ్యర్థి హన్మంత్ షిండే ఆధ్వర్యంలో ఎన్నికల దిశా దశ నిర్వహించి మైనారిటీలా ఐక్యత, వారి సంక్షేమలు, షాదీ ముబారక్, పెన్షన్లు, మైనారిటీ వాడాలలో సిసి రోడ్లు, తదితర అంశాలు సమావేశం ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం మద్నూర్, బిచ్కుంద, జుక్కల్, పెద్ద కొడపగల్, పిట్లం, డో%శీ%గ్లీ, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల నుండి ముస్లిం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయ వంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27న బిచ్కుంద కేంద్రంలోని బండాయప్ప ఫంక్షన్ హాల్ లో సమావేశం కార్యస్థలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ మండలా సమావేశం లో మైనారిటీ సీనియర్ నాయకులు మొయిన్ పటేల్, గఫ్ఫార్ పటేల్ (చిన్న శక్కర్గ ) కోప్షన్ మెంబర్ నిజమోద్దిన్, సుల్తాన్, కలిం పటేల్,అసద్, బిచ్కుంద కోప్షన్ మెంబర్ జావీద్, అబ్రార్, అన్వార్, మాజీ కోప్షన్ మెంబర్ బాబా, యునుస్, తదితరులు పాల్గొన్నారు.



## మట్టా రాగమయి విజయాన్ని ఆకాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం..

### వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం...

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి విజయాన్ని ఆకాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలందరికీ వివరించారు. తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు హామీలను, పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలు వివరించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం ఒక వచ్చిన 100 రోజుల్లో ఈ పథకాన్ని కచ్చితంగా నెరవేరుస్తుందని తెలిపారు .కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు , ఉపసర్పంచ్ ఎర్రి నరసిం హారావు స్వామి, కటికి కాంతారావు గారు, బలరాం, రవీంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా బి ఆర్ ఎస్ ఇంటింటి ప్రచారం...

నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 24(అక్షరం న్యూస్)

మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ముమ్మురంగా నిర్వహించారు. నాగర్ కర్నూలు ఎమ్మెల్యేగా మరొకసారి మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మరోసారి బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని సంక్షేమ పథకాలను కొనసాగాలంటే కెసిఆర్ ప్రభుత్వం రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్య, ఎంపిటిసిలు లక్ష్మమ్మ, విజయలక్ష్మి, భాషమౌని రాములు, చన్న నరసింహ, బాబు, బన్నె రాములు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# 8చెక్ డ్యాములు 62 కోట్లతో నిర్మించి మండలాన్ని సస్యశ్యామలం చేసాం

- శనిగరం ప్రాజెక్టుకు 23 కోట్లు, సింగరాయ ప్రాజెక్టుకు 5 కోట్లు కేటాయించాం
- తెలంగాణ ఉద్యమ కాలం నుండి బీఆర్ఎస్ పార్టీ కంచుకోట కోహెడ
- ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించండి.. సతీష్ కుమార్
- సతీష్ కుమార్ కు మద్దతుగా వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు
- జోరు వానలో ప్రచార హెూరు.. గ్రామ గ్రామాన కొనసాగుతున్న కారు జోరు
- సతీష్ కుమార్ కే మా మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసిన అలీ నగర్ ప్రజలు



కోహెడ సిద్దిపేట నవంబర్ 24(అక్షరం న్యూస్) కోహెడ మండలం తంగళ్ళపల్లి, కూరెళ్ళ, ధర్మసాగర్ పల్లి, వెంకటేశ్వర్ల పల్లి, అనుబంధ గ్రామం షేర్ అలీఖాన్ నగర్ లలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు సతీష్ కుమార్ కు మంగళ హారతులతో, కోలాటాలతో, బతుకమ్మలు, బోనాలతో, దప్పుచప్పులతో ఘన స్వాగతం పలికారు. బొట్టు పెట్టి ,పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో మోయతుమ్మెద వాగు, ఎల్లమ్మవాగు, పిల్లివాగు లపై 8 చెక్ డ్యాములు 62 కోట్ల వ్యయంతో నిర్మించి నీటిని నిల్వ చేసుకోవడం వల్ల కోహెడ మండలంలో వేల ఎకరాలు సస్యశ్యామలమై పచ్చని పంటలు పండుతున్నాయని, సింగరాయ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 0.5 టీఎంసీ నుండి 1.0 టిఎంసిగా పెంచామని అందుకు 5 కోట్లు వెచ్చించామని, కోహెడ మండల వరప్రదాయని నిజాం కాలంనాటి శనిగరం ప్రాజెక్టుకు మరమ్మతుల కోసం 23 కోట్లు కేటాయించామని, కోహెడ పోలీస్ స్టేషన్ శాశ్వత భవనం 2 కోట్లతో నిర్మించామని, తంగళ్ళపల్లి గ్రామ అభివృద్ధి, సంక్షేమానికై ఇప్పటివరకు 44.29 కోట్లు కేటాయించానని, కూరెళ్ళ గ్రామానికి 34.51 కోట్లు, నూతన గ్రామపంచాయతీ ధర్మసాగర్ పల్లికి 7.98 కోట్లు, వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి 8.91 కోట్లు కేటాయించి అభివృద్ధి చేశామని, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, బిటి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు, గ్రామపంచాయతీ లకు ట్రాక్టర్ల కొనుగోలు, డంపింగ్ యార్డ్ స్మశానవాటిక, హరితహారం, పల్లెప్రకృతి వనం, అవెన్యూ ప్లాంటేషన్, గ్రామాలలో చెట్ల పెంపకం కోసం నర్సరీ, కూలిపోయిన ఇండ్ల శిథిలాల తొలగింపు, తడి చెత్త పొడి చెత్త సేకరణ, గ్రామపంచాయతీ వర్కర్ల జీతాలు, సోక్ పిట్ల నిర్మాణం, కరెంటు పోల్స్ వైర్ల బిగింపు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మరుగుదొడ్ల నిర్మాణం, మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటల మరమ్మత్తులు, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, శ్రీనిధి లోన్లు, కేసీఆర్ కిట్లు, అంగన్వాడీ కేంద్రం నిర్వహణ కోసం నిధులు, తెల్ల రేషన్ కార్డుల ద్వారా రేషన్ బియ్యం, చేప పిల్లల పంపిణీ, గొర్రెల పంపిణీ, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య ఖర్చుల కోసం నిధులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ వివిధ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని, అలాగే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల సహకారంతో 9076 కోట్లతో అభివృద్ధి చేశానని ముందు బృహత్తరమైన ప్రణాళికలతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని, ఈవీఎం మిషన్ పై కారు గుర్తు నాలుగో నెంబర్ పై ఉంటుందని తెలిపారు. సతీష్ కుమార్ కు మద్దతుగా కోహెడ మండలం తంగళ్ళపల్లి, కూరెళ్ళ, వెంకటేశ్వర్ల పల్లి, ధర్మసాగర్ పల్లి నుండి సుమారు 60 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.

సతీష్ కుమార్ వెంకటేశ్వర్లపల్లి అలాగే అనుబంధ గ్రామం షేర్ అలీ నగర్ లకు ఎన్నికల ప్రచారానికి వర్షంలోనే వెళ్లారు అయినా ప్రజలందరూ తమ అభిమాన నాయకుని రాక కోసం గొడుగులతో, కవర్లు పట్టుకొని ఎదురుచూసి ఆయనకు ఘన స్వాగతం పలికారు సతీష్ కుమార్ వర్షంలోనే ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు, అభివృద్ధిని చూసి మళ్లీ తనను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ జై కేసీఆర్, జై తెలంగాణ, జై సతీష్ కుమార్, మేమంతా మీ వెంటే అని నినాదాలతో హెూరెత్తించారు.

# ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని ముఖ్యమంత్రి మనకు అవసరమా..నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ జిల్లా/ పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :సెక్ర టేరియట్ కు రాణి ఫామౌజ్ లో వుండే తెలంగాణ ముఖ్యమంత్రిని మనకు అవసరమా ? ఫాం హౌస్ లోనే అక్కడే వుంచుదాం.డిసెంబర్ 3వ తేదిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయం.ప్రజాదీవన యాత్ర హన్మకొండ 29 వ డివిజన్ లో రామన్నపేటలో మహమ్మద్ ముదస్సిర్ ఖయ్యుం ఇంటి నుండి ప్రారంభమై కీస్ హై స్కూల్, అసదుద్దీన్ స్ట్రీట్, కృష్ణమూర్తి కిరాణం, ఓ.ఎస్. నగర్, జెండా, యాసీన్ సాహబ్ స్ట్రీట్, బొమ్మల సత్యం స్ట్రీట్, రఘునాథ్ నగర్, బొడ్రాయి మీదుగా సాగి అయేషా మస్జిద్ వద్ద ముగిసింది. అనంతరం అయేషా మస్జిద్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కే. శివ కుమార్ పాల్గొని ప్రచారం నిర్విహించారు.ఈ సందర్భంగా కర్నాటక డిప్యూటీ సిఎం. డి.కే.శివ కుమార్ గారు కార్నర్ మీటింగ్లో మాట్లాడుతూ..తెలంగాణంలో 3 వ రోజు నేను వచ్చి కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన వస్తుంది.నాకు మార్పు కనబడుతుంది. నాకు నమ్మకం ఉంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని హామీ. తెలంగాణాలో కేసిఆర్ కుటుంబ పాలన సాగుత ఎన్నది.ఫామౌజ్ లో వుండే తెలంగాణ ముఖ్యమంత్రిని అక్కడే వుంచుదాం.టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.ప్రజలు అందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించిన ఉప ముఖ్యమంత్రి డీకే.సోనియా గాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తెలంగాణా రాష్ట్రము ఇస్తానని చెప్పి మాట నిలబెట్టుకుంది.తెలంగాణా ఇస్తే నేను నా పార్టీని కాంగ్రెస్ పార్టీలోకి విలీనం చేసి బంగారు తెలంగాణా కోసం పాటు పడుతామని చెప్పి కాంగ్రెస్ పార్టీకి వెన్ను పోటు పొడిచాడు.తెలంగాణా రాష్ట్రము ఏర్పడిన తర్వాతా దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి తానూ ముఖ్యమంత్రీగా కూర్చొని దళితులని మోసం చేసాడు.ఏరాష్ట్రంలో నయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందో అక్కడ బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధి ఎలాగైతే తెలంగాను ఇచ్చారో, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మనం మన అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి సోనియా గాంధీ కి బహుమతిగా ఇవ్వాలి.ఇంటికో ఉద్యోగామిస్తానాన్న కే.సి.ఆర్ మాట నిలబెట్టుకోలేదు. %ంజూంఎ% లోనే 17 సార్లు పేపర్ లీక్ అయిందంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందా ?బిజేపి బీఆర్ఎస్ రెండు ఒకటే పార్లమెంట్ లో బిల్లు పెట్టినప్పుడు బిల్లు పాస్ కాడానికి బిజెపి కి సపోర్ట్ చేసింది కే.సి.ఆర్ కాదా ? వీరు ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ డ్రామాలు చేస్తున్నారు గల్లి లో లొల్లి దిల్లీలో దోస్తీ చేస్తున్నారు.





స్వయానా ప్రధానమంత్రి మోడీ ఏ దేశంలోని మొదటి కరప్షన్ ముఖ్యమంత్రి అంటే కే.సి.ఆర్ అని అన్నాడు.

దళితులకు 3 ఎకరాల్ భూమీ ఇస్తానని అన్నాడు ఎవరికైనా వచ్చిందా ?ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని ముఖ్యమంత్రి మనకు అవసరమా ?

కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరిట లక్ష 20 కోట్ల 20 వేల కోట్ల రూపయలు దోచుకున్నాడు.డిసెంబర్ 3వ తేదిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం.

కర్ణాటక లో అమలు చేసిన విధంగా గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపిన ఉప ముఖ్యమంత్రి.నాయిని రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించి అసెంబ్లీ కి పంపించాలి.ఈ కార్యక్రమలో డివిజన్ అద్యక్షుడు ఓరుగంటి పూర్ణ కర్ణాటక ఆరోగ్య %ు% కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి దినేష్ గుండురావు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, , వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, జిల్లా డిసిసిబి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రా, వు టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ బుద్ధా జగన్, జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు యూత్ కాంగ్రెస్, ఎన్,.ఎస్,ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క
- ఖమ్మం జిల్లాలో ప్రియాంక గాంధీ పర్యటనను విజయవంతం చేయండి..
- సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి ని అత్యధిక
- మెజార్టీతో గెలిపించండి...
- మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

సీఎల్పీ మల్లు భట్టి విక్రమార్క కొత్తగూడెం వెళుతూ తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడుతూ. .ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి..ఇందిరమ్మ రాజ్యం అంటేనే అందరికీ పని ఇచ్చి తిండి పెట్టిన రాజ్యం..కోరి తెచ్చుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్కటి ప్రజలకు దక్కలేదు,నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం దక్కకుండా అడ్డుగా ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచుదాం, దంచుదాం, దించుదాం, ప్రజల సంపద ప్రజలకు పంచుదాంకాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తాం..ప్రజల సంపద ప్రజలకు పంచాలనీ 6 గ్యారంటీలు తెచ్చాం...మహాలక్ష్మి పథకం



క్రింద. ప్రతి మహిళకు 2500 ప్రతి నెల అకౌంట్ లో వేస్తాం...మహిళలకు గ్యాస్ సిలిండర్ 500 కి ఇస్తాం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తాం.. ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా బాధ పడకూడదు. ఇల్లు లేకుండా బాధపడడం రాష్ట్రానికి సమాజానికి మంచిది కాదు.. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇంటి స్థలాలు ఇస్తుంది ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తుంది. అనారోగ్యంతో ఈ రాష్ట్రంలో ఎవరు బాధపడోద్దు. అని ఆరోగ్య శ్రీ 10లక్షల రూపాయల వరకు పెంచుతాం...

ప్రతి మండల కేంద్రంలో 20 ఎకరాలకు తగ్గకుండా ఇంటర్నేషనల్ పాఠశాలలు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, బ్లాక్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దివీల కృష్ణయ్య, దుండేటి వీరారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, ఎర్రి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిత్ర ధర్మాన్ని పాటిదాం..

### ఉమ్మడి అభ్యర్థులను గెలిపిద్దాం..

### ఖమ్మం నియోజక వర్గ సమావేశంలో నారాయణ

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 24( అక్షరంన్యూస్)

ఖమ్మం : దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్,

సిపిఐ ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయని ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డా" కె. నారాయణ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నియోజక వర్గ సిపిఐ సమితి సమావేశం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. నియోజక వర్గ కన్వీనర్ ఎస్ కె జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ -మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మత పరమైన విభజన తీసుకువచ్చి రాజకీయ లబ్ది పొందెందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇదే సమయంలో అవసరమైన ప్రతిసారి బిజెపికి -వంతపాడుతూ కేసిఆర్ తెలంగాణను పాలిస్తున్నారన్నారు. బయటకి వేర్వేరు పార్టీలుగా కనిపించిన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒకే తాను ముక్కలని నారాయణ తెలిపారు. ఇటువంటి స్థితిలో




బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎంలను ఓడించేందుకు కాంగ్రెస్తో జట్టు కట్టామని ఆయన తెలిపారు. ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఖమ్మంలో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజాపాషా, జిల్లా కార్యదర్శి -పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, కార్పొరేటర్లు బిజి క్లెమెంట్, చామకూరి వెంకటనారాయణ, మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 1621 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం.




### కలెక్టర్ ఉదయ్ కుమార్.

నాగర్ కర్నూల్ నవంబర్ 24(అక్షరం న్యూస్)

80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు,వికలాంగులు ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో భాగంగా శుక్రవారం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 14 మంది వృద్ధులు,19 మంది వికలాంగులు, అచ్చంపేట లో 45 మంది వృద్ధులు, 29 మంది వికలాంగులు, కొల్లాపూర్ లో 26 మంది వృద్ధులు,36 మంది వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో మొత్తం 300 మంది హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోగా శుక్రవారం వరకు మొత్తం 185 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అదేవిధంగా ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగంలో భాగంగా శుక్రవారం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో471 మంది, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 460 కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో 301 మంది ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లాలోని ఎన్నికల సిబ్బంది రాష్ట్రంలోని ఇతర జిల్లా నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎన్నికల సిబ్బంది 204 మంది ఉద్యోగస్తులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ శనివారంతో ముగుస్తుందని, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈనెల 28వ తేదీ వరకు వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు.

పోల్ సిబ్బంది నిర్ణీత కేంద్రాల్లో మాత్రమే ఓటు వేయాలన్నారు. ఇతర జిల్లాల నియోజకవర్గాల్లోని పోస్టల్ బ్యాలెట్లను కలెక్టరేట్లోలోని ఫెసిలిటీషియన్ సెంటర్లో నాగర్ కర్నూల్ జిల్లాలోని నియోజకవర్గాల ఓటర్లు కలెక్టరేట్ తో పాటు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లోనూ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఈ నెల 30 న జరిగే ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆయా నియోజకవర్గాలలో ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు.





# బస్వాపురం గ్రామంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం..

### నాన్న నీ మళ్ళీ నల్గొవ సారి గెలిపించి, ఆశీర్వదించండి.. సండ్ర. భార్గవ్

ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బస్వాపురం గ్రామంలో సత్తుపల్లి బి.అర్. యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర విజయాన్ని కాంక్షిస్తూఈ నెల 30 వ తారీకు జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కార్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర తనయుడు

భార్గవ్ సండ్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోబి. అర్. యస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ధూపాటి. నరేష్ రాజు, మండల యూత్ అధ్యక్షులు శీలం. శ్రీనివాస రెడ్డి, బస్వాపురం గ్రామ అధ్యక్షులు కర్నాటి సైదిరెడ్డి, బస్వాపురం గ్రామ నాయకులు నరసింహరావు,పేటూరి నరసింహారావు, క్రిష్ణ రావు, కొండ పల్లి. కోటయ్య,నాగభూషణం రెడ్డి, మోదుగు. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్లిన కొత్తగూడ గులాబీ సైన్యం

మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 24/అక్షరం న్యూస్:- ములుగు నియోజక వర్గ కేంద్రం లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు కొత్తగూడ ఏజెన్సీ నుంచి తరలి వెళ్లిన గులాబీ సైన్యం,కొత్తగూడ ఏజెన్సీ లోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు సైతం ములుగు బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ సభకు తరలివెళ్లారు, ములుగు నియోజకవర్గం లో ఈసారి ఎలాగైనా గులాబీ జెండా ఎగురవేయాలనే పట్టు దలతో ఉన్న నాయకత్వ ఆ దిశగా అడుగులు వేస్తోంది, అందులోభాగంగా గత సార్వ త్రిక ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కకు అదిక మెజా రిటీ ఇచ్చిన కొత్తగూడఏజెన్సీ పై ఈ సారి ప్రత్యేక దృష్టి పెట్టి తమ ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా చేయడం తో పాటు.ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొన్న ప్రజా ఆశీర్వాద సభ కు అధిక సంఖ్యలో జనాలను తరలించడం లో కొత్తగూడ, గంగారం మండలాల ఎన్నికల ఇన్చార్జ్ టిఎస్ రెడ్కో ఛైర్మెన్ ఎరువ సతీష్ రెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్, అధికార ప్రతి నిది బాణోత్ నెహ్రూనాయక్, గంగారం మండల పార్టీ అధ్య క్షులు ఇర్ప సూరయ్య,రాష్ట్ర నాయకులు ఈసం సమ్మయ్య, జంగాలపల్లి సర్పంచ్ బాలకృష్ణ లతో పాటు రెండు మండలాల కు చెందిన సర్పంచ్ లు ఎంపీ టీసీ సభ్యులు స్థానిక నాయ కులతో సమిష్టి గా చేసిన ప్రయత్నాలతో ములుగు సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలించారు.



# ఎన్నికల ప్రచారంలో మంత్రి కొప్పుల

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ధర్మపురి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. శుక్రవారం వెల్గటూర్ మండలంలోని పల్లె పల్లె తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మంగళ హారతులు పట్టి.. బతుకమ్మ, కోలాటం వేస్తూ ఘన స్వాగతం పలుకుతున్నారు మొకట్రావుపేట గ్రామంలో నిర్వహించిన ప్రచారం సందర్భంగా గ్రామ కూడలి లో జెడ్పిటిసి సభ్యురాలు సుధారాణి, ఇతర మహిళలతో కలిసి రామక్క పాటకు స్టెప్పులు వేసి ఓటర్లను ఆకట్టుకున్నారు.మంత్రి కొప్పులగ్రామంలో వృద్ధులు, మహిళలను కలుస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు.



## పైడిపల్లి, నాగారం గ్రామలలో ఎమ్మార్పీఎస్ ప్రచారం

హనుమకొండ /పరకాల/ నవంబర్ 24, అక్షరం న్యూస్.

మహాజన నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుండె జబ్బుల ప్రదాత వికలాంగుల ఆత్మబంధువు, వృద్ధులు వితంతువుల పెన్షన్ పెంపు ప్రదాత మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం శుక్రవారం రోజు పరకాల నియోజకవర్గంలోని పరకాల మండలం పైడిపల్లి, నాగారం గ్రామాలలో మాదిగ గూడలలో బిజెపి బలపరిచిన అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ప్రచారం చేస్తూ బలహీన వర్గాల బిడ్డ ప్రజా సేవకుడు పేదల పక్షపాతి డాక్టర్ ఖాళి ప్రసాద్ గారు 30 సంవత్సరాలుగా డాక్టర్ వృత్తిలో ఉంటూ అనేక మంది నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించి నేడు ప్రజాసేవ నిమిత్తమై పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్నటువంటి కాళీ ప్రసాద్ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ కోరారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ జీవితంలో ఆయన సేవలు పరకాల నియోజకవర్గ ప్రజలకు చాలా అవసరమని కొనియాడారు. గతంలో ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నటువంటి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అయినటువంటి చల్లా ధర్మరెడ్డి తొమ్మిదేళ్ల పరిపాలన పరకాల నియోజక వర్గాన్ని అంధకారంలోకి నెట్టు వేయడమే కాకుండా పరకాల నియోజకవర్గాన్ని సైతం లేకుండా చేసేందుకు కుట్రలు ఎన్నో చేశారు. తన ఆస్తులను పాస్తులను కాపాడుకోవడం కోసమే చల్ల ధర్మ రెడ్డి తహతలాడుతున్నాడని, వెంటనే ప్రజలు తిరస్కరించాలని అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రేగూరి ప్రకాష్ రెడ్డి , బడా కాంట్రాక్టర్ వారు కూడా వారి ఆస్తులను కాపాడుకోవడం కోసమే రాజకీయ జీవితాలను లగ్జరీ విలాసవంతమైన జీవితాలను గడిపేందుకే ప్రజాసేవ పేరుతో నేడు ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు అడిగేందుకు వస్తున్నటువంటి ఈ ఇద్దరి రెడ్డి నాయకులను ప్రజలు ఓడించాలని అన్నారు. రెడ్డి, వెలమ దొరల గడీల పరిపాలనకు చరమగీతం పాడి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ కాళి ప్రసాద్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు బొచ్చు ప్రశాంత్ మాదిగ , వినయ్ మాదిగ ,శివ మాదిగ ,భారత్ మాదిగ , శ్రీను మాదిగ ,అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## కందాలలకు అండగా నిలవాలి...

- తన పిల్లలకు పెట్టుకున్నట్లు ప్రజలకు పెట్టిండు..
- కందాల లాంటి నాయకుడు తెలంగాణాలోనే లేడు మోసగాళ్లను నమ్మొద్దు..
- కందాలను గెలిపించి, అసెంబ్లీకి పంపాలి..
- ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి ఎన్నికల సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు, కందాల ఉపేందర్ రెడ్డి, తాతా మధు..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 24 (అక్షరంన్యూస్)

ఈ ఐదేళ్లూ ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజల్ని కన్న బిడ్డల్లా అంటిపెట్టుకుని

తను సంపాదించిన దానిలో తన పిల్లలకు పెట్టుకున్నట్లు ప్రజలకు ఎంతో కొంత పెట్టుకుని ప్రజలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి ని మంచి మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు .పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఎంపీ నామ , ఉపేందర్ రెడ్డితో కలిసి మాట్లాడారు.. ప్రజలు ఏమి అడిగినా కాదనకుండా ఏదో ఒకటి ఇచ్చి పంపించిన ఘనత కందాలది అన్నారు .వాస్తవానికి తెలంగాణలో కందాల లాంటి నాయకుడు లేడని, ఇది నిజమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణాలో పెద్ద ఎత్తున అభివృద్ధి , సంక్షేమం జరిగిందన్నారు .ఒక్క పోలేపల్లి గ్రామం లోనే రూ. 14న్నర కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ,ఇది చరిత్ర అన్నారు. రైతుల ఖాతాల్లో 7 కోట్ల మేర రైతుబంధు పథకం కింద జమ చేయడం జరిగింద న్నారు. గతంలో ఆడబిడ్డ పుడితే బాధపడే వారిని కానీ కెసిఆర్ వల్ల ఆడపిల్ల ఇంటికి లక్ష్మీదేవిగా భావిస్తున్నారని చెప్పారు .ఎన్నికలప్పుడు వచ్చి పచ్చి అబద్ధాలు చెప్పే వారికి ప్రజలే గుణపాఠం చెప్పాలని అన్నారు .స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్లలో దేశంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి ఎక్కడ జరగలేదని చెప్పారు .భవిష్యత్తులో ఉన్న సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, కొత్త మేనిఫెస్టో అమలు చేసుకోవాలన్న కెసిఆర్ కు అండగా ఉండి, బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు తాళ్లూరి జీవన్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పిటిసి వరప్రసాద్ ,ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు చిత్తారి సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### నామ కు, కందాలకు బ్రహ్మరథం..

ఈ సందర్భంగా పోలేపల్లి లో జరిగిన భారీ రోడ్డు షోకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బ్రహ్మరథం పట్టి, ఘన స్వాగతం పలికారు.

# నేటి కలియుగంలో జన్మించిన కలియుగ పురుషుడు సిఎం కేసీఆర్

- గోదావరి నదిపై కరకట్ట నిర్మాణం చేపట్టాలి.
- కేబుల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయండి.
- సీఎంను కోరిన చందర్.
- 70 ఏళ్లుగా పట్టాలకు నోచుకోని పెద్దంపేట రాయదండి కురుజు కమ్మి భూములకు పట్టాల్సిన ఘనత సీఎం కెసిఆర్ దే.
- కారు గుర్తు కు ఓటు వేసి సిఎం కేసీఆర్ ఋణం తీర్చుకోవాలి.
- ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన వేలాది మంది ప్రజలకు కృతజ్ఞతలు.
- రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.




గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 24/అక్షరం న్యూస్:

నేటి కలియుగం లో జన్మించిన కలియుగ పురుషుడు సిఎం కేసీఆర్ అని....ఆనాడు రాముణ్ణి మనం చూడలేదనీ ఈ నాటి సిఎం కేసీఆర్ రూపంలో మనం రామున్ని చూస్తున్నని తెలంగాణ రాష్ట్రం కోసం జన్మించిన కారణ జన్ముడు సిఎం కేసీఆర్ అని కారు గుర్తు ఓటు వేసి వారి ఋణం తీర్చుకోవాలని రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.శుక్రవారం గోదావరిఖని జవహర్‌లాల్ స్టేడియంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్ర నేర్పిన గాయాల నుండి తెలంగాణ గేయమై ఉద్భవించిన నాయకుడు సిఎం కేసీఆర్ అన్నారు.సింగరేణి కార్మికులను కంటికిరెప్పలా కాపాడుకుంటూ గత పాలకులు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు ఇచ్చిన మహనేత సిఎం కేసీఆర్ రని అన్నారు.కాలుష్యానికి నిలయంగా ఉన్న ఈ ప్రాంతం లో మెరుగైన వైద్య సేవలు అందాలని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన సిఎం కేసీఆర్ కు రుణ పడి ఉంటామన్నారు.సివిల్ జడ్జ్ కోర్టు,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుతో పాటు రాయదండి లో 1800 ఎకరాల కుర్జు ఖమ్మీ భూములకు పట్టాలు అందించింది సిఎం కేసీఆర్ అన్నారు.రామగుండం లో గోదావరికి కి కర కట్ట నిర్మించాలని,కుటీర పరిశ్రమలు కావాలి,కాంట్రాక్టు కార్మికులు పర్మినెంట్ కావాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ని కోరగా వారుసానుకూలంగా స్పందించారు.ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన వేలాది మంది ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి ఆశీర్వాదించాలన్నారు.






# నిరుద్యోగుల ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు చేస్తా

- కోరుకంటి చందర్ ను గెలిపిస్తే రామగుండం నియోజకవర్గం సమస్యలు పరిష్కారిస్తా.
- ఎన్నికలు వచ్చినపుడు ఆగమాగం కావద్దు..
- అభ్యర్థి గుణగణాలు,పార్టీ చూసి ఓటు వేయాలి.
- బీ ఆర్ ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం.
- యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేసింది.
- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు




(పెద్దపల్లి జిల్లా బ్యూరో)గోదావరిఖని ప్రతినిధి/ నవంబర్ 24/అక్షరం న్యూస్:

రామగుండంలో నిరుద్యోగుల ఉపాధి కోసంపరిశ్రమలు ఏర్పాటు చేస్తానని కోరుకంటి చందర్ ను గెలిపిస్తే రామగుండం నియోజకవర్గం సమస్యలు పరిష్కారిస్తా మని ఎన్నికలు వచ్చినపుడు ఆగమాగం కావద్దు అభ్యర్థి గుణగణాలు,పార్టీ చూసి ఓటు వేయాలనీ కారు గుర్తుకు ఓటు వేసీ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ను ఆశీర్వాదించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. రామగుండం నియోజక వర్గం గోదావరిఖని సింగరేణి స్టేడియంలో శుక్రవారం జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో సిఎం కేసీఆర్ పాల్గొని ప్రసగించారు. ఎన్నికలు వచ్చినపుడు ఆగమాగం కావద్దు అభ్యర్థి గుణగణాలు,పార్టీ చూసి ఓటు వేయాలన్నారు.

బీ ఆర్ ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమన్నారు. యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేసిందన్నారు. సింగరేణి నీ నాశనం చేసిందే కాంగ్రెస్ అని చేతకాక సింగరేణి నీ కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా పుట్టించిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు.సింగరేణి తెలంగాణ కొంగు బంగారమని తెలంగాణ ప్రభుత్వం వచ్చాకా కార్మికులను కంటికి రెప్పలగా కాపాడుతున్నా మని,సింగరేణి కార్మికులకు లాభాల వాటా పెంచామని, లాభాల వాటా,దీపావళి బోనస్ కలిపి వెయ్యి కోట్లు ఇచ్చన్నారు.కార్మికులకు వేతనాలు ట్యాక్స్ మినహాయింపు చేస్తామన్నారు.సింగరేణీలో 15 వేల మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగాలను కల్పించా ంమన్నారు.రైతు బందు పుట్టించిందే బీఆర్ఎస్ అన్నారు.3గంటల కరెంట్ చాలని రేవంత్ రెడ్డి అంటుండు 3 గంటల కరెంట్ సరిపోతుందా?అని సభకులను వారు ప్రశ్నించారు.ధరణి వచ్చాకే రైతుల చేతికి భూమి హక్కులు వర్తంచాయన్నారు.ధరణి నీ బంగాళాఖాతం లో వేయాలని అంటున్నారని వాళ్ళనే బంగాళాఖాతం లో వేద్దామన్నారు.సింగరేణినీ మరింత ముందుకు తీసుకుపోతామని చెప్పారు. చందర్ తెలంగాణ ఉద్యమ సమయంలో 74 రోజులు జైల్లో ఉన్నాడని అన్నారు.రామగుండం లో మరిన్ని పరిశ్రమలు తీసుకువస్తామని కోరుకంటి చందర్ ను బారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.ఈ బహిరంగ సభలో ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్,ఎంపి వెంకటేష్ నేత ఎమ్మెల్సీ మధుసునచారి, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగీ అనిల్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్ రావు, రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,జడ్పీటీసీ ఆముల నారాయణ, టిబిజికేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య,మిరియాల రాజిరెడ్డి,మూల విజయరెడ్డి,కౌశిక హరి కార్పోరేటర్లు బీ ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అమిత్ షా రోడ్‌షోలో దొంగల చేతివాటం

హైదరాబాద్,నవంబర్27(అక్షరం న్యూస్):

కేంద్ర హోంమంత్రి అమిత్ షా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రోడ్ షో లో జేబుదొంగలు, చైన్ స్నాచర్స్ హల్‌చల్ చేసి పర్సులు చోరీ చేశారు. ఓ మహిళ మెడలో గొలుసును దొంగ లాగుతుండగా ఆమె గట్టిగా అరవడంతో అక్కడే ఉన్న పోలీసులు దొంగను అదుపులోకి తీసుకున్నారు. దీంతో పాటు సెల్ ఫోన్ దొంగిలిస్తున్న వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. రోడ్ షో లో పాల్గొనడానికి వస్తే తమ జేబులు ఖాళీ చేశారని కొందరు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## వరుస డీప్‌ఫేక్ వీడియో ఉదంతాలు

- **అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం**
- **కట్టడికి చర్యలు తీసుకుంటామని ప్రకటన**

న్యూఢిల్లీ,నవంబర్27((అక్షరం న్యూస్):

సోషల్ మీడియాలో వరుస డీప్‌ఫేక్ వీడియోల ఉదంతాలు ఆందోళన కలిగిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. త్వరలోనే వీటి నియంత్రణ, తగిన చర్యలు తీసుకునేందుకు ఒక అధికారిని నియమిస్తామని కేంద్ర ఎలక్ట్రానిక్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ శుక్రవారంనాడు తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ఒక వెబ్‌సైట్ రూపొందిస్తామని, ఐటీ నిబంధనలు ఉల్లంఘించే సామాజిక మాధ్యమాలపై ప్రజలు ఇందులో తమ ఫిర్యాదును నమోదు చేయవచ్చని చెప్పారు. డీప్‌ఫేక్‌కు పాల్పడిన బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రభుత్వం ప్రజలకు సహకరిస్తుందన్నారు. ÷రిలుత సామాజిక మాధ్యమాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని, సామాజిక మాధ్యమాలు సహకరించి కంటెంట్ సోర్స్ వివారాలు అధికారులకు అందజేస్తే బాధ్యతలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. డీప్‌ఫేక్‌లను అరికట్టేందుకు సామాజిక మధ్యమాలు తప్పనిసరిగా తమ టర్మ్స్ ఆఫ్ యూజ్‌ను ఐటీ నిబంధనలకు అనుగుణంగా మార్చాలని, ఇందుకోసం వారికి వారం రోజులు గడువు ఇస్తున్నామని మంత్రి చెప్పారు. ఈరోజు నుంచి ఐటీ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి ఉపేక్ష చూపించే ప్రసక్తే లేదన్నారు. డీప్‌ఫేక్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గతవారంలో ఆందోళన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్ వీడియోలు సృష్టిస్తూ కృత్రిమ మేధను దుర్వినియోగం చేస్తున్నారని, టెక్నాలజీని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ అంశంపై ఇతర దేశాలతో కలిసి పనిచేసేందుకు కూడా భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. కాగా, డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం, సర్క్యులేషన్ చేస్తే రూ.లక్ష వరకూ జరిమానా, మూడేళ్ల జైలు శిక్ష ఉంటుందని కేంద్రం చెబుతోంది. సంఘంలోని ప్రముఖ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని డీప్‌ఫేక్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వస్తుండటం ప్రపంచ దేశాలను సైతం ఆందోళనకు గురిచేస్తోంది.

## ఎపిలో కులగణన వాయిదా

- **27 కు బదులుగా డిసెంబర్ 10 నుంచి అమలు**
- **వివరాలు వెల్లడించిన మంత్రి వేణుగోపాలకృష్ణ**

అమరావతి,నవంబర్27((అక్షరం న్యూస్): ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కుల గణన పక్రియను తాత్కలికంగా వాయిదా వేశారు. ఈ విషయాన్ని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 27వ తేదీ నుండి కుల గణన పక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించింది. ఇందు కోసం సన్నాహాక శిబిరాలను కూడా పూర్తి చేశారు. పూర్తి స్థాయి కులగణనకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 27 నుంచి వారం రోజుల్లో కులగణన చేయాలనుకున్నారు. కానీ ఇప్పుడు డిసెంబర్ 10వ తేదీ నుండి చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం కొనసాగుతోంది. దీంతో పాటుగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో, కులగణన కార్యక్రమాన్ని డిసెంబర్ 10వ తేదీ వరకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కులగణన సర్వేను వారం రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నిర్ణయాల్లో సవరణ చేసింది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద వేర్వేరు చోట్ల మూడు గ్రామ సచివాలయాలు, రెండు వార్డు సచివాలయాల పరిధిలో సర్వే నిర్వహించారు. ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కసరత్తు పూర్తి చేసింది. డిసెంబర్ 3 నాటికి సర్వే పూర్తి చేయాలని భావించింది. కానీ, ఇప్పటికే ప్రారంభమైన కార్యక్రమాల్లో అవాంతరాలు రాకుండా తాజా నిర్ణయం తీసుకుంది.కులగణన వాలంటీర్లతో నిర్వహింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక యాప్ సిద్ధం చేశారు. కుల గణన సర్వే వివరాల నమోదుకు వాలంటీర్ల సెల్ ఫోన్ లో ప్రత్యేక యాప్ పొందుపరిచారు. సర్వే ప్రారంభం నుంచి ముగింపు వరకు వాలంటీరు ఒకే సెల్ ఫోన్ ను వినియోగించాలి. వివరాలు సేకరించేటప్పుడు గానీ, పూర్తి అయిన తరువాత గానీ, స్క్రీన్ షాట్ లేదా వీడియో రికార్డింగ్ చేసేందుకు వీలు లేకుండా యాప్ ను డిజైన్ చేసారు. సర్వేలో భాగంగా చిరునామా, కుటుంబ సభ్యుల సంఖ్య, వివాహ వివరాలు, కులం, ఉపకులం, మతం, రేషన్ కార్డు నంబర్, విద్యార్హత, ఇంటి వివరాలు, వంట గ్యాస్ తో పాటుగా ఉపాధికి సంబంధించిన వివరాలు సేకరించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు డిసెంబర్ 10వ తేదీ నుంచ కులగణన ప్రారంభం అవుతుంది. కులగణన ద్వారా బీసీ కులాలకు సంబంధించి ఒక స్పష్టత వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. వృత్తులవారీగా సమగ్ర అధ్యయనం చేపట్టనుంది ఏపీ ప్రభుత్వం. దీంతో బీసీ సామాజిక వర్గాల వారీగా ఉన్న జనాభాపై స్పష్టత రానుంది. ఇలా వివరాలు తెలిస్తే.. పథకాలు సక్రమంగా అమలు చేయవచ్చని అంచనా వేస్తోంది.

## ఖతార్‌లో భారత్ నేవీ అధికారులకు ఊరట

- **కేంద్రం అప్పీల్‌తో ఆగిన శిక్షల అమలు**

న్యూఢిల్లీ,నవంబర్27((అక్షరం న్యూస్)::ఖతార్‌లో మరణ శిక్ష పడిన 8 మంది మాజీ నేవీ అధికారులకు శిక్ష తగ్గించేందుకు, కుదిరితే విడిపించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. వారికి విధించి శిక్షను అధ్యయనం చేయాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు ఖతార్ కోర్టు అంగీకరించింది. దీంతో వారికి విధించిన మరణ శిక్షను మార్చే అవకాశం ఉంది. ఈ 8 మంది భారత మాజీ నేవీ అధికారులకు మరణ శిక్ష విధిస్తూ ఖతార్ న్యాయస్థానం అక్టోబర్ 26న తీర్పు వెలువరించడంతో భారత ప్రభుత్వం షాకైంది. విదేశాంగ మంత్రి బాధితుల కుటుంబాలతో మాట్లాడారు. న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని.. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దహ్రా గ్లోబల్ అనే సంస్థ తరఫున ఖతార్ నేవీకి శిక్షణ ఇచ్చేందుకు వెళ్లిన ఈ 8 మందిని గత ఏడాది దోహాలో అరెస్ట్ చేశారు. ఎందుకు అరెస్ట్ చేశారో కూడా చెప్పకుండా.. ఖతార్ అధికారులు వారిని అప్పటి నుంచి ఏకాంత నిర్బంధంలో ఉంచారు. ఖతార్ కోర్టు మరణ శిక్ష విధించిన వారిలో నవతేజ్ సింగ్ గిల్, బీరేంద్ర కుమార్ వర్మ, సౌరభ్ వశిష్ట్ ఇంతకు ముందు ఇండియన్ నేవీలో కెప్టెన్లుగా పని చేశారు. అమిత్ నాగ్‌పాల్, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా నేవీలో కమాండర్లుగా వ్యవహరించారు. రాగేష్ సెయిలర్‌గా పని చేశారు. ఖతార్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని భారత్ చూస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఖతార్ న్యాయస్థానం ఒకేసారి 8 మంది భారత మాజీ నేవీ అధికారులకు మరణ శిక్ష విధించడంతో.. ఇరు దేశాల మధ్య సంబంధాలు సున్నితంగా మారాయి. ఖతార్‌లో 8 లక్షల మంది భారతీయులు ఉండగా.. ఆ దేశం నుంచి మనం భారీ మొత్తంలో సహజవాయువును దిగుమతి చేసుకుంటున్నాం. ఖతార్‌తో దౌత్యపరంగా చర్చలు జరిపిన భారత ప్రభుత్వం.. భారత మాజీ నేవీ అధికారులను ఏకాంత నిర్బంధం నుంచి అందర్నీ జైల్లో ఒకే వార్డులో ఉంచేందుకు ఒప్పించింది. ఇప్పుడు ఖతార్ కోర్టు కూడా శిక్ష విషయంలో భారత ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలిస్తామని చెప్పడంతో.. తమ వారికి శిక్ష తగ్గుతుందని వారి కుటుంబీకులు ఆశిస్తున్నారు.

# పినపాక గడ్డపై కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు: పాయం వెంకటేశ్వర్లు...

**-భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు.**

**- దందాల తాతారావుకు రాజకీయ సమాధి తప్పదు.**



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, నవంబర్24(అక్షరం న్యూస్):మండలంలోని మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో మొదటిగా సీతారాంపురం గ్రామంలో బొడ్రాయికి పూజలు చేసి ర్యాలీని సీతారాంపురం, పొట్లపల్లి గడ్డంపల్లి, ఐలాపురం, మల్లారం పాండురంగాపురం, అమరారం, దుగినేపల్లి, జానంపేట లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పాయానికి మండల కాంగ్రెస్ శ్రేణులు 1000 బైక్ లతో ఘనస్వాగతం పలికి రోడ్ షోని కొనసాగించారు. ర్యాలీలో 3000 మంది కాంగ్రెస్ అభిమానులు పాల్గొనడంతో పినపాక లో హస్తం గెలుపును ఆపడం ఎవరి సాధ్యం కాదని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.టిడిపి, సీపీఐ ,టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు తన రోడ్ షోని అభిమానులు, కార్యకర్తల సందడితో నినాదాలతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కొనసాగించారు. ప్రతి గ్రామంలో గ్రామ దేవతల వద్ద పూజలు ఆచరించి కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను వివరిస్తూ ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉపయోగించాలని అన్నారు. గడచిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని కానీ కెసిఆర్ కుటుంబం ధనిక కుటుంబం గా అవతారం ఎత్తిందని తెలంగాణ ప్రజల ఆలోచనలను ఆశలను అధికారం రూపంలో వాడుకొని మాయమాటలతో తమ పబ్బం గడుపుతున్నారని ధ్వజమెత్తారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు.మహాలక్ష్మి,రైతు భరోసా,గృహజ్యోతి,ఇందిరమ్మఇండ్లు,యువ వికాసం,చేయూత

మరియు వివిధ డిక్లరేషన్ లను ప్రజలకు వివరించారు.గతంలో తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరిన స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు,ఇసుక దందాలు, సెటిల్మెంట్లు చేసి తాను అభివృద్ధి చెందారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,కావున కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా తనను బలపరిచిన మిత్ర పక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు చందా సంతోష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, పాకాలపాటి పెద్దబ్బాయి, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షుడు బుర్ర సోమేశ్వర్ గౌడ్,నియోజకవర్గ నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని ఆగం పట్టించిన కాంగ్రెస్

**డిపెండెంట్ ఉద్యోగాలకు ఎసరు పెట్టారు**

**వెయ్యికోట్లను పంచిన ఘనత తమదే**

**ప్రజాశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్ వెల్లడి**



రామగుండం,నవంబర్27(అక్షరం న్యూస్):

దద్దమ్మ కాంగ్రెస్‌కు చేతగాక సింగరేణిని సమైక్య నేతల చేతుల్లో పెట్టారని సీఎం కేసీఆర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సింగరేణి 134 ఏళ్ల కింద పుట్టిన మన సొంత కంపెనీ. నిజాం రాజు కాలంలో పుట్టిన కంపెనీ. మన సొంత ఆస్తి. ఈ కాంగ్రెస్ దద్దమ్మ నాయకులకు చేతగాక సమైక్య నాయకుల చేతిలో పెడితే కేంద్రం దగ్గర అప్పులు తెచ్చారు. రూ.600కోట్ల మారటోరియం సింగరేణి మీద ఉండేది. ఆ అప్పులు కట్టుడు చేతగాక మా వళ్లకాదని చేతులెత్తేసి కేంద్రానికి 49శాతం వాటా పుట్టించారు. మన సింగరేణి వందశాతం మనకే ఉంటుండే. అలా లేకుండా చేసిందే కాంగ్రెస్' అంటూ విమర్శించారు. తెలంగాణను ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్. గోదావరి ఒరుసుకుంటు పారే మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో మంచినీళ్ల గోస, కరెంటు గోస. చేనేత కార్మికుల చనిపోవుడు. రైతులు ఆత్మహత్యలు చేసుకునుడు. కరెంటు ఇస్తే తెల్లందాక ఇంత. పొద్దందాక ఇంత. ఆడ పాములు కరిచి చనిపోవుడు. విపరీతమైన బాధలు పడ్డాం. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఉండే. వాటిని ఊడగొట్టింది కాంగ్రెస్సే కదా? గవర్నమెంట్ కాంగ్రెస్సే. ఒప్పందాలపై సంతకాలు పెట్టి ఉన్న హక్కులను పోగొట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత దాన్ని పునరుద్ధరించుకున్నాం. అంతేకాకుండా 15వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. మీ కండ్ల ముందు జరిగిన చరిత్ర. అనేక కారణాలు ఉన్నయ్. కాంగ్రెస్ వాళ్లు ఉన్నప్పుడు ఇవ్వలేదు. మేం ఇస్తుంటే ఓరుస్త లేరు' అంటూ విమర్శించారు. ఎన్నో ఏండ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అన్ని వర్గాలను, కులం మతం అనే తేడా లేకుండా కలుపుకొని ముందుకు తీసుకుని పోతుంది బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే మీరు మంచి పద్ధతుల్లో ఆలోచన చేసి ఓటేస్తే మంచి జరుగుతది. చందర్ గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉద్యమకారుడు. ఉద్యమ కాలంలో 74 రోజులు జైల్లో ఉన్నాడు. ఆయన కూడా సింగరేణి కార్మికుడి కుమారుడు. కాబట్టి సింగరేణి గురించి బాగా అవగాహనం ఉంది. ఇక బొగ్గు, నీళ్లు ఉన్నాయి. రవాణా వసతి

ఉంది. ట్రైన్ కూడా ఉంది. మాకు పరిశ్రమలు లేవు అని చందర్ చెప్పారు. రామగుండం నిర్లక్ష్యానికి గురైంది సమైక్య రాష్ట్రంలో. మనం ఇప్పుడు కుదుటపడ్డాం. ఈ ప్రాంతానికి రావాల్సిన పరిశ్రమల గురించి ఆలోచించి తీసుకువస్తాం. దాని కోసం నేను కృషి చేస్తాను' అని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఎన్నడన్నా సింగరేణి చరిత్రలో కార్మికులకు రూ. 1000 కోట్లు పంచారా అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. కానీ ఇవాళ బీఆర్ఎస్ గవర్నమెంట్ కార్మికులకు బోనస్, లాభాల వాటా కింద 32 శాతం ఇచ్చిందని కేసీఆర్ గుర్తు చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. సింగరేణి మనది మనకే ఉండే. ఉన్న తెలంగాణను ఊడగొట్టినట్టు, సింగరేణిని ముంచిది కూడా కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీకి చేత కాక కేంద్రం వద్ద అప్పులు తెచ్చి, అవి తిరిగి కట్టలేక 49 శాతం వాటా వాళ్లకు కట్టబెట్టారు. కాంగ్రెస్ చేతకాని తనం వల్ల వంద శాతం మనకున్న సింగరేణి, అప్పుల కింద కేంద్రానికి సగం వాటా పోయింది. ఇదే కాంగ్రెస్ ఇంటక్, ఐటక్ నాయకులు డిపెండెంట్ ఉద్యోగాలు వద్దని సంతకాలు పెట్టిన భక్తులు కూడా వాళ్లే. ఇవాళ 15 వేల మంది ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. ఎన్నడన్నా సింగరేణి చరిత్రలో 1000 కోట్లు పంచారా..? బోనస్ కానీ, లాభాలా వాటా కానీ ఇవాళ 32 శాతం ఇచ్చుకుని ముందుకు పోతున్నాం. సింగరేణి అన్ని రకాలుగా కాపాడే బాధ్యత తీసుకుని ముందుకు పోతున్నాం అని కేసీఆర్ తెలిపారు. భూపాలపల్లికి వంద శాతం ఇంజినీరింగ్ కాలేజీ తీసుకువస్తాం. ఆ బాధ్యత నాది అని మనవి చేస్తున్నా. భూమపాల్లిని జిల్లా చేసిందే కేసీఆర్. గతంలో మధుసూదనాచారి ఉన్నప్పుడు రెండు, మూడు సార్లు వచ్చాను. భూపాలపల్లి చాలా అభివృద్ధి



చేసుకున్నాం. వెంకటరమణారెడ్డి నా వద్దకు ఎప్పుడొచ్చినా నియోజకవర్గం పని అడుగుతడు. పర్సనల్ పని అడగలేదు. సీనియర్ నాయకుడు, అనుభవం ఉన్న నాయకుడు. తప్పకుండా భూపాలపల్లికి మేలు జరగాలంటే వెంకటరమణా రెడ్డి గెలవాలి. గెలిస్తేనే లాభం జరుగుతది. లేకపోతే కింద మీద అయితది, ఆగమయ్యే ఆస్కారం ఉంటది. మీరంతా పట్టుబట్టి వర్షంలో కూడా ఇంత పెద్ద సంఖ్యలో సభకు ఎలా హాజరయ్యారో, ఇదే పద్ధతిలో నవంబర్ 30న ఓట్లు వేయించి గెలిపించాలని కోరుతున్నా అని చెబుతూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609